



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 275 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | సోమవారం 23 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## ఇజ్రాయెల్,అమెరికా విరుచుకు పడుతున్న వేళ.. ఇరాన్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్!





## రాహుల్‌కు 'మేకిన్ ఇండియా' అంటే ఏంటో తెలియదు

- మన దేశంలో ఏం తయారవుతుందో ఒకూడా ఆయనకు తెలియదు
- యూపీఏ ప్రభుత్వ హయాంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉండేది
- ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక పదేళ్లలో దేశాన్ని ఐదో ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దారు




## ఇరాన్ అన్నంత పని చేసింది

- ప్రపంచ దేశాలపై ప్రభావం!
- హోర్ముజ్ జలసంధి మూసివేతకు ఆ దేశ పార్లమెంట్ ఆమోద ముద్ర వేయడంతో ఇరాన్ ఈ నిర్ణయం
- అమెరికా దాడుల తర్వాత ఓపిక నశించిన ఇరాన్ ఇక హోర్ముజ్ జలసంధి మూసివేతే లక్ష్యంగా పావులు

# యోగాంధ్ర గిన్నిస్ రికార్డు

- స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు
- విశాఖ వేదికగా జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది.
- యోగా ప్రజలను మరోసారి ఏకం చేసింది: ప్రధాని మోదీ
- రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి విజయమిది: చంద్రబాబు



విశ్వం వాయిస్ న్యూస్ విశాఖపట్నం

విశాఖ వేదికగా జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. దీనిపై ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. యోగా ప్రజలను మరోసారి ఏకం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలనే ఉద్యమాన్ని బలోపేతం చేసినందుకు ఏపీ ప్రజలను అభినందించారు. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం.. చాలా మందిని ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రేరేపిస్తుందని అన్నారు.

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి విజయమిది: చంద్రబాబు

ఒక లక్ష్యం కోసం ఐక్యంగా ఉన్నప్పుడు మనం ఏం సాధించగలమో తెలిపేందుకు గిన్నిస్ రికార్డు ఒక నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ యోగా డే నిర్వహణ ద్వారా ఏపీ సాధించిన ప్రపంచ రికార్డు.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి విజయమన్నారు. ఈ అద్భుత ఘనతను - మిగతా3లో



## 'వ్యవసాయం దండగన్న చంద్రబాబు.. రైతులకు ఏం మేలు చేస్తాడు?

- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- చంద్రబాబు చెప్పేటివి బూటకపు మాటలు
- ఎన్నిసార్లు చంద్రబాబు సీఎం అయిన రైతులను పట్టించుకున్నది లేదు
- ప్రజలను భయభ్రాంతులకు ఈ ప్రభుత్వం గురిచేస్తోంది

# 2047 నాటికి వికసిత్ భారత్ సాధించేలా మోదీ లక్ష్యం

- ప్రపంచంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు ఉండాలి
- వాటి ద్వారా వచ్చే ఫలితాలను సమాజంలో అన్ని వర్గాల వారికి అందించడమే ప్రధాన ఉద్దేశం
- ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి



విశ్వం వాయిస్ న్యూస్ విజయవాడ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2047 నాటికి వికసిత్ భారత్ సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఆదివారం విజయవాడలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దగ్గుబాటి పురందేశ్వరి, పాతూరి నాగభూషణం, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు ఉండాలని, వాటి ద్వారా వచ్చే ఫలితాలను సమాజంలో అన్ని వర్గాల వారికి అందించడమే ప్రధాన ఉద్దేశమని, అందరికీ సంక్షేమం, దేశం అభివృద్ధి సాధించడమే వికసిత్ భారత్ లక్ష్యమని ఆమె అన్నారు. రైతులు, యువత, మహిళలను అభివృద్ధి పథంలో నడపాలని, యువతకు వివిధ రూపాల్లో ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయూతను ఇస్తున్నారని పురందేశ్వరి పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం అనేక పథకాలు - మిగతా3లో



## 'వర్షాకాలంలోనూ ఏరివేస్తాం'..

- మావోయిస్టులకు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక
- ఆయుధాలు వీడి, అభివృద్ధి పథంలో కలిసి రావాలని మావోయిస్టులకు పిలుపు
- "ప్రతిసారి వర్షాకాలంలో పరిస్థితులను అనుకూలంగా తీసుకుని మావోయిస్టులు విశ్రాంతి తీసుకునేవారు
- కానీ, ఈసారి వర్షాకాలంలో వారిని నిద్రపోనివ్వం.

## ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం సమావేశం

'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో అమరావతిలో సమావేశం

కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు

ఏడాది సంక్షేమం, అభివృద్ధిపై సమీక్ష, భవిష్యత్ లక్ష్యాలపై చర్చ.. సమావేశం అనంతరం విందు





## జగన్‌పై కేసు నమోదు

- గుంటూరు ఎస్పీ ప్రకటన
- సింగయ్య మృతి కేసులో జగన్‌తో పాటు డ్రైవర్, మరికొందరు నేతల పేర్లు చేర్చిన పోలీసులు
- ఈ నెల 18న గుంటూరు ఏటుకూరు రోడ్డులో ప్రమాదం
- జగన్ కారు కింద సింగయ్య పడినట్లు వీడియో ఆధారాలున్నాయన్న ఎస్పీ
- అనుమతికి మించి కాన్వాయ్‌లో వాహనాలున్నాయని వెల్లడి

# వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు

- లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు ప్రిపేర్...
- మరో నాలుగేళ్లు అధికారంలో ఉండటంతో అధికార పార్టీ వైపు ప్రజలు కూడా మొగ్గు చూపుతారు
- అధికార పార్టీకి చెందిన వారు ఎన్నికయితే తమ సమస్యలను పరిష్కరిస్తారని భావించి అటు వైపు చూస్తారు
- అయితే ఏపీ రాజకీయాలను నమ్మలేం



విశ్వం వాయిస్ న్యూస్ విజయవాడ

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు మామూలుగా లేవు. ఇక వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీలు ఇలా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీలు, వైసీపీ అమితుమీ తేల్చుకోవడానికి సిద్ధమయ్యాయి. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పెద్దగా ఇబ్బంది ఉండదు. అందులో పార్టీ సింబల్ ఉండదు. కాకపోతే పార్టీ బలపర్చిన అభ్యర్థులే గెలిచి సర్పంచ్, ఉప సర్పంచ్ లుగా ఎన్నికవుతారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో మాత్రం ఖచ్చితంగా పార్టీ సింబల్ ఉండటం, బీఫారాలు కూడా - మిగతా3లో

# కూటమి ప్రభుత్వం మరోసారి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది

- ఏపీ ప్రభుత్వం మరో రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోందని జగన్ ఆరోపణ
- జూన్ 24న ఏపీఎండీసీ ద్వారా బాండ్ల జారీకి ప్రయత్నాలు చేస్తోందని వెల్లడి
- రాష్ట్ర సంచిత నిధికి ప్రైవేటు వ్యక్తులకు అనుమతిస్తున్నారని విమర్శ
- ఏపీఎండీసీ భవిష్యత్ రాబడులు, ఖనిజ సంపద తాకట్టు పెడుతున్నారన్న జగన్
- హైకోర్టులో కేసు విచారణలో ఉండగా బాండ్ల జారీ అనుచితమని వ్యాఖ్య



విశ్వం వాయిస్ న్యూస్ విజయవాడ

ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మరోసారి భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందని, రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) ద్వారా జూన్ 24న నిబంధనలకు విరుద్ధంగా, మునుపెన్నడూ లేని విధంగా నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్సీడీ) రూపంలో బాండ్ల జారీకి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన పలు కీలక అంశాలను లేవనెత్తుతూ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదం లేకుండా రాష్ట్ర ఖజానా నుంచి నిధుల ఉపసంహరణకు వీలు కల్పిస్తూ, ప్రైవేటు పార్టీలకు రాష్ట్ర సంచిత నిధి (కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ది స్టేట్)ని అందుబాటులోకి తెస్తున్నారని జగన్ ఆరోపించారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204లను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, రాష్ట్ర సంచిత నిధిని హామీగా చూపి ఏపీఎండీసీ రుణాలు సేకరించడానికి అనుమతించడం ఆర్టికల్ 293(1)కి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఏపీఎండీసీకి భవిష్యత్తులో వచ్చే ఆదాయం మొత్తంపైనా బాండ్ హోల్డర్లకు ప్రత్యేక హక్కు కల్పించారని, దీనికి అదనంగా సుమారు రూ.1,91,000 కోట్ల - మిగతా3లో

# ‘వ్యవసాయం దండగన్న చంద్రబాబు.. రైతులకు ఏం మేలు చేస్తాడు?

**చిత్తూరు జిల్లా:** వ్యవసాయం దండగన్న చంద్రబాబు రైతులకు ఏం మేలుచేస్తాడంటూ.. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పుంగనూరులో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కోట్ల రూపాయలు చిత్తూరు జిల్లాలో టమోటా రైతులు నష్టపోయారన్నారు. తోతాపురి మామిడి కాయలు కిలో 2,3 రూపాయలు ధరలు ఉంటే రైతులు ఎలా బతకాలి? చంద్రబాబు చెప్పేటివి బూటకపు మాటలు” అంటూ మండిపడ్డారు. “ఎన్నిసార్లు చంద్రబాబు సీఎం అయిన రైతులను పట్టించుకున్నది లేదు. వ్యవసాయం దండగ అని స్వయనా ఒక సీఎంగా ఉంటూ ఆయన మాట్లాడారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తుంటే రైతులకు గిట్టుబాటు ధరలు ఎక్కడ వస్తాయి?. ఇలాంటి ముఖ్యమంత్రి



ఉండడం చాలా బాధాకరం. మన రాష్ట్రంలో దాదాపు 75 శాతం రైతులు వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్నారు. రైతులకు ప్రభుత్వం చేదోడు వాదోడుగా నిలవాల్సిందిపోయి అందరి రైతుల ఉసురుతీస్తున్నారు” అని పెద్దిరెడ్డి ధ్వజమెత్తారు. “రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు వైఎస్ జగన్ వెళ్తుంటే.. వైఎస్సార్‌సీపీ నాయకులను వేధిస్తూ కేసులు పెడుతున్నారు. ప్రజలను భయభ్రాంతులకు ఈ ప్రభుత్వం గురిచేస్తోంది. మా ప్రభుత్వంలో రైతుల నుంచి టమోటా కొని రైతులను అదుకున్నాం. గతంలో రైతులు క్రాప్ హాలిడే అని పెట్టారు. ఇక నాలుగు సంవత్సరాలు రైతులు ఈ ప్రభుత్వంలో సెలవులో ఉండాల్సిందే. రైతులకు చేయూత ఇచ్చే ప్రభుత్వం కాదు ఇది. గిట్టుబాటు ధరలు లేకుండా రైతులు అవస్థలు పడుతుంటే చంద్రబాబు పట్టించుకోవడం లేదు” అని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిప్పులు చెరిగారు.

# పాపం కన్నా...

సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణకు వచ్చే ఎన్నికలలో సత్తెనపల్లి నియోజకవర్గం సీటు దక్కుతుందా? లేదా? అన్న చర్చ జరుగుతుంది. ఇప్పటికే టీడీపీ నాయకత్వం ఆయనను దూరం పెట్టి మరీ వచ్చే ఎన్నికలకు ఆయనకు సత్తెనపల్లి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చేందుకు కూడా సిద్ధపడకపోవచ్చం టున్నారు. అందుకు అనేక కారణాలున్నాయని చెబుతున్నారు. కన్నా లక్ష్మీనారాయణ వయసు రీత్యానే కాకుండా ఇక జనంలో పెద్దగా తిరగలేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం టీడీపీలో అంతా యువత మంత్రమే ప్రధానంగా వినిపిస్తుంది. ముఖ్యంగా టీడీపీకి పట్టున్న గుంటూరు జిల్లాలో టీడీపీ హైకమాండ్ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా అది నిజంగా వారికి వరంగానే చెప్పాలి. సీనియర్ నేతగా, కాపు సామాజికవర్గంగా కన్నా లక్ష్మీనారాయణకు తిరుగులేదు. ఎందుకంటే ఒకప్పుడు కాపు సామాజికవర్గానికి కన్నాయే బ్రాండ్ అంబాసిడర్. అయితే జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత అదికూడా పోయింది. కాపు నేత అంటే ఇప్పుడు పవన్ కల్యాణ్ మాత్రమే ఆ సామాజికవర్గానికి కనపడుతున్నారు. ఇక జిల్లా కూడా కన్నా లక్ష్మీనారాయణకు ఇబ్బంది కరంగా మారింది. కమ్మ సామాజికవర్గం నేతలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ప్రధానంగా టీడీపీలో ఉంటే జిల్లా పార్టీపై కూడా పట్టు చిక్కే అవకాశం లేదు. ఎందుకంటే సీనియర్ నేతలు ఎందరో ఈ జిల్లాల్లో పసుపు పార్టీలో



ఉండటంతో పాటు వారి మాట చెల్లుబాటు అవుతుంది తప్పకన్నామాటను ఎవరూ ఖాతరు చేయరు. రాయపాటి సాంబశివరావు వంటి బలమైన నేతలనే వయసు ప్రభావంతో ఆయనను పార్టీ పక్కన పెట్టేసిన విషయాన్ని కొందరు గుర్తుచేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన కన్నా లక్ష్మీనారాయణ తర్వాత ఆ పదవీకాలం పూర్తికావడంతో పాటు తనకు రాజకీయ పదవులు ఏవీ దక్కవన్న నిర్ణయానికి వచ్చిన కన్నా 2024 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. అప్పటి క్యాలిక్యులేషన్స్ ప్రకారం కన్నా లక్ష్మీనారాయణకు సత్తెనపల్లి నియోజకవర్గం టిక్కెట్ ను పార్టీ ఇచ్చింది. గెలిచిన తర్వాత మంత్రి పదవి ఆశించినా, ఆయనకు దక్కకపోవడానికి అనేక కారణాలున్నాయి. సామాజికవర్గంతో పాటు జిల్లాలో అప్పటికే కీలక నేతలకు మంత్రి పదవులు దక్కడంతో కన్నా ఆశలు గల్లంతయ్యారు.... ఇకవచ్చే ఎన్నికల నాటికి కన్నా స్థానంలో కోడెల శివరాం పేరును ఖరారు చేసే అవకాశాలున్నాయని పార్టీ లో పెద్ద టాక్ నడుస్తుంది. ఎందుకంటే గుంటూరుజిల్లాలోకమ్మ సామాజికవర్గంలో కోడెల కుటుంబాన్ని రాజకీయంగా తొక్కేసిందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తుంది. కోడెల శివప్రసాద్ కు పల్నాడుజిల్లాలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఆయన చనిపోయిన తర్వాత కుటుంబాన్ని చేరదీయకపోవడంపై కమ్మ సామాజికవర్గంలో అగ్రస్థానం లో ఉన్న వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంతో వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి టిక్కెట్ ను కోడెల శివరాంకు టిక్కెట్ ఇచ్చే అవకాశముందని చెబుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగి సంఖ్య పెరిగినా కూడా టీడీపీ వచ్చే ఎన్నికల్లో యువతకే ప్రాధాన్యత ఇవ్వాలన్న లక్ష్యంతో ఉందని,అందువల్ల కన్నా లక్ష్మీనారాయణకు సత్తెనపల్లి కూడా దూరం అవుతుందన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. మరి కన్నా లక్ష్మీనారాయణ రాజకీయ భవిష్యత్ ఎలా ఉంటుందన్నది చూడాలి

# ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం సమావేశం

ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం తమ తొలి ఏడాది పాలనపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రేపు (జూన్ 23) అమరావతిలో కీలక సమావేశం జరగనుంది. పాలనాపరమైన అంశాలు, సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నారు. 26 జిల్లాల నుంచి హాజరయ్యే అధికారులతో సమావేశం ముగిసిన అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు అందరితో కలిసి అక్కడే ఏర్పాటు చేసిన విందులో పాల్గొంటారు. వాస్తవానికి, కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న జూన్ 12వ తేదీనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తొలుత భావించారు. అయితే, అహ్మదాబాద్ సమీపంలో జరిగిన ఘోర విమాన ప్రమాదం కారణంగా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చింది. ఇప్పుడు, రేపటి సమావేశంలో గత ఏడాది కాలంలో చేపట్టిన పాలనా సంస్కరణలు, తీసుకొచ్చిన మార్పులు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధికి చేసిన కృషిని ప్రభుత్వం సమగ్రంగా సమీక్షించుకోనుంది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధిపతులు (హెచ్ఓడీలు), ప్రభుత్వ కార్యదర్శులు, మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారు. తొలి ఏడాది సాధించిన ప్రగతిని వివరిస్తూ, రెండో ఏడాదిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, నిర్దేశించుకోవాల్సిన లక్ష్యాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నారు. రాబోయే నాలుగేళ్లలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు, అభివృద్ధి లక్ష్యాలను ఎలా సాధించాలనే అంశంపై కూలంకషంగా చర్చించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎదురైన ఆర్థిక, పాలనాపరమైన సవాళ్లను అధిగమించి, రాష్ట్రాన్ని పునర్నిర్మాణ పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. స్వల్పకాలిక అభివృద్ధి లక్ష్యాలతో పాటు, ‘వికసిత ఆంధ్రప్రదేశ్’ సాధన కోసం ‘స్వర్ణాంధ్ర ఏ2047’ వంటి దీర్ఘకాలిక ప్రణాళికలను కూడా ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించడం, 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి కీలక అంశాలపై ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

# వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

ఉండటంతో వీటి ఫలితాలు అధికార, విపక్ష పార్టీలు రాజకీయాలపై ఒక అంచనాకు వచ్చేందుకు అవకాశముంటుంది. సహజంగానే అధికార పార్టీకి... స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. మరో నాలుగేళ్లు అధికారంలో ఉండటంతో అధికార పార్టీ వైపు ప్రజలు కూడా మొగ్గ చూపుతారు. అధికార పార్టీకి చెందిన వారు ఎన్నికయితే తమ సమస్యలను పరిష్కరిస్తారని భావించి అటు వైపు చూస్తారు. అయితే ఏపీ రాజకీయాలను నమ్మలేం. ప్రజల్లో ఉన్న అసంతృప్తి, సంతృప్తి పాళ్లను కొలమానంగా దీనిని పరిగణనలోకి తీసుకోవడానికి కూడా వీలులేదు. వైసీపీ హయాంలో జరిగిన స్థానికసంస్థల ఎన్నికల్లో ప్రజలు వైసీపీ వైపు మొగ్గ చూపారు. దాదాపు అన్ని కార్పొరేషన్లను వైసీపీ కైవసం చేసుకుంది. మున్సిపాలిటీల్లో తాడిపత్రి మినహాయిస్తే అన్నింటిని ఫ్యాన్ పార్టీ గెలుచుకుంది. పంచాయతీలంటే వైసీపీ అనుకూలురే ఎన్నికయ్యారు... మానవతను పెంపొందించే సామూహిక ప్రక్రియ వైసీపీ, టీడీపీ నేతల ధీమా.... అయితే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు అధికార పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ ఫలితాలతో కూటమి ప్రభుత్వం తేలిపోవడం ఖాయమని ధీమాగా ఉన్నారు. కానీ టీడీపీ నేతల్లో ఏ మాత్రం బెరుకు, భయం లేదు. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల్లో ఎక్కువ భాగం అమలుచేయడంతో పాటు ఇంకా కొన్నింటిని అమలు చేయడానికి రెడీ అవుతుండటంతో ఎన్నికల సమయానికి తమకు గ్రౌండ్ అనుకూలంగా మారుతుందని టీడీపీ నేతలు లెక్కలు వేసుకుంటు?న్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు తమ నియోజకవర్గం, జిల్లాల పరిధిలో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో క్లీన్ స్వీప్ చేస్తామన్న నమ్మకం పసుపు పార్టీ నేతల్లో ఉంది. అనేక అంశాలు ప్రభావితంచేసే... కానీ అనేక అంశాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పనిచేస్తాయని చెప్పక తప్పదు. ఇచ్చిన హామీలు అమలయిన వారు హ్యాపీగా ఉంటారు. అమలు కాని వారు అసంతృప్తిగా ఉంటారు. పథకాలు దక్కని వారు ఖచ్చితంగా అధికార పార్టీపై అసహనంతో ఉంటారు. దక్కిన వారు మళ్లీ అధికార పార్టీ గుర్తుపైనే ఓటేస్తారు. అయితే అధికారంలో ఉన్న పార్టీ ఏ మేరకు పథకాలను




అందించింది? ఎంత అభివృద్ధి ఆ ప్రాంతంలో ఈ ఏడాదిలో సాధించింది? అన్న దానిపైనే ఎక్కువగా స్థానికసంస్థల ఫలితాలు ఆధారపడి ఉంటాయి. మరొక వైపు అధికార పార్టీకి ఎటూ అధికారం అడ్వాంటేజీగా ఉంటుంది. అందుకే వచ్చే ఏడాది జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనం నుంచి సౌండ్ ఎలా వస్తుందన్నది చూడాల్సి ఉంది. అయితే ఈ ఫలితాలు సాధారణ ఎన్నికలకు ప్రభావితం చేయలేవని స్పష్టంగా చెప్పొచ్చు. ఎందుకంటే నాలుగేళ్ల సమయం ఉంది కాబట్టి.

## 2047 నాటికి వికసిత్ భారత్ సాధించేలా మోదీ లక్ష్యం..

-మొదటిపేజీ తరువాయి

అమలు చేస్తున్నారన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యాపారాలు పెట్టుకునే అవకాశం కల్పించారని, డ్రోన్‌ల కొనుగోలుకు పది లక్షలు ఉంటే.. అందులో ఎనిమిది లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, రెండు లక్షలతో వ్యవసాయానికి ఈ డ్రోన్‌లు వాడుకోవచ్చునని ఆమె అన్నారు.

**రైతులకు ప్రతి ఏడాది రూ. 6వేలు..**

రైతుల కోసం ప్రతియేడాది రూ. 6 వేలు కేంద్రం ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం వారికి అదనంగా డబ్బులు ఇస్తోందని పురందేశ్వరి అన్నారు. ఫసల్ భీమా యోజన ద్వారా రైతులకు సహకారం అందిస్తోందని, రైతు సుభిక్షంగా ఉంటే.. దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. బీసీ కమిషన్‌కు చట్ట బద్దత ఇచ్చి, బీసీ కులాలకు అండగా నిలిచారన్నారు. ఎస్సీ కులాల వారి సంక్షేమం కోసం అనేక పథకాలు ద్వారా సబ్సిడీ రుణాలు ఇస్తోందని, బీజేపీ అంటే ఎస్సీలకు వ్యతిరేకం అని విపక్షాలు ప్రచారం చేశాయని.. అయినా ప్రజలు మోదీ సమర్థవంతమైన పాలనను నమ్మారని అన్నారు. అంబేద్కర్‌ను గౌరవించిన ఏకైక పార్టీ, ఆయన ఆశయాలను అమలు చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని పురందేశ్వరి పేర్కొన్నారు.

**అంబేద్కర్ పేరుతో కాంగ్రెస్ రాజకీయం..**

వాజ్‌పేయి హయాంలో అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చారని, ఆయన నడయాడిన నేల, నివాసం ఉన్న ప్రదేశాలను బీజేపీ ప్రభుత్వం పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసిందని పురందేశ్వరి అన్నారు. కాంగ్రెస్ అంబేద్కర్ పేరు చెప్పి రాజకీయం చేసిందని.. అంబేద్కర్ కోసం అసలు కాంగ్రెస్ నేతలు ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ జమానా నుంచి కాంగ్రెస్ వాళ్లు అంబేద్కర్‌ను అవమానిస్తూనే వచ్చారని.. ‘అంబేద్కర్ రాజ్యాంగం వల్లే నేను ప్రధాని అయ్యానని’ మోదీ గర్వంగా చెప్పుకున్నారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని 22 సార్లు సవరించినా.. అది ప్రజల కోసమేనని చెప్పారు. ప్రభుత్వాలను కూలదోయడానికి, వాక్ స్వాతంత్ర్యం హరించడానికి రాజ్యాంగాన్ని మార్చలేదని, ఎస్సీ మోర్చా సమావేశం ద్వారా ఈ పరిణామాలను తాము ప్రజల్లోకి తీసుకెళుతున్నామన్నారు. యోగా డే సందర్భంగా రెండు గిన్నిస్ రికార్డులు ఏపీకి దక్కడం ఆనందంగా ఉందన్నారు. 23వ తేదీన శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్ సందర్భంగా నివాళులు అర్పిస్తామన్నారు. ఎమర్జెన్సీ దివస్‌తో పాటు, తల్లి పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమం చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా దళిత సమ్మేళనాలు చేపట్టి ప్రజలకు అన్ని విషయాలు వివరిస్తామని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు.

## యోగాంధ్ర గిన్నిస్ రికార్డు..

-మొదటిపేజీ తరువాయి

సాధ్యం చేసిన ప్రతి ఒక్కరికీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఉత్సాహం, అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. యోగాంధ్ర ప్రపంచరికార్డులో భాగస్వాములైన అందరినీ సీఎం అభినందించారు.

## జగన్‌పై కేసు నమోదు..

మాజీ ముఖ్యమంత్రి జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగయ్య అనే వృద్ధుడి మృతికి సంబంధించిన కేసులో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో జగన్ ను నిందితుడిగా చేర్చినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సంచలన ప్రకటన చేశారు. ఆదివారం రాత్రి గుంటూరులోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలను తెలిపారు. ఈ నెల 18వ తేదీన మాజీ ముఖ్యమంత్రి జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా గుంటూరులోని ఏటుకూరు రోడ్డు బైపాస్ వద్ద ఈ దురదృష్టకర సంఘటన జరిగిందని ఎస్పీ వివరించారు. రోడ్డు పక్కన తీవ్ర గాయాలతో పడి ఉన్న సింగయ్య అనే వృద్ధుడిని గుర్తించి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారని తెలిపారు. వెంగళాయపాలెం గ్రామానికి చెందిన సింగయ్య మృతిపై ఆయన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొదట కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అనంతరం, ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు చేపట్టామని, ఇందులో భాగంగా సీసీటీవీ ఫుటేజ్‌లు, డ్రోన్ కెమెరా దృశ్యాలు, ఘటనా స్థలంలో ఉన్నవారు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. “లభించిన ఒక వీడియోలో... మృతుడు సింగయ్య మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ వాహనం కింద పడిపోవడం, వాహనం టైరు ఆయనపై నుంచి వెళ్లినట్లు స్పష్టంగా ఉంది” అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కీలక ఆధారాల నేపథ్యంలో, తాము కేసు సెక్షన్లను మార్చి, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 105 (నిర్లక్ష్యం కారణంగా మరణానికి కారణమవడం), సెక్షన్ 49 కింద కేసు నమోదు చేశామని వివరించారు. ఈ కేసులో వాహనం నడిపిన డ్రైవర్ రమణారెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్, అలాగే కాన్వాయ్‌లో ఉన్నట్లుగా భావిస్తున్న నాగేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు పేర్ని నాని, విడదల రజనిలను కూడా నిందితుల జాబితాలో చేర్చినట్లు ఎస్పీ తెలిపారు. “జగన్‌కు 14 వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చాం. కానీ, తాడేపల్లి నుంచి కాన్వాయ్ ప్రారంభమైనప్పుడు దాదాపు 50 వాహనాలతో పర్యటన సాగింది. లభించిన ఆధారాల మేరకు దర్యాప్తు కొనసాగిస్తున్నాం. చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటాం” అని సతీష్ కుమార్ స్పష్టం చేశారు. జూన్ 18న సత్తెనపల్లిలో ఒక విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని, ప్రమాదం జరిగిన రోజు అప్పటికి అందుబాటులో ఉన్న సమాచారం మేరకే ఆరోజు వేరే ప్రైవేట్ వాహనం కింద సింగయ్య పడిపోయాడని చెప్పామని, అయితే లోతైన దర్యాప్తులో మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చాయని ఎస్పీ పేర్కొన్నారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, చట్టప్రకారంగానే కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, తుది నిర్ణయానికి వస్తామని ఆయన మీడియాకు వివరించారు.

## కూటమి ప్రభుత్వం మరోసారి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది

-మొదటిపేజీ తరువాయి

విలువైన ప్రభుత్వ ఖనిజ సంపదను కూడా ఎన్సీడీ బాండ్ హోల్డర్లకు తాకట్టు పెడుతున్నారని జగన్ ఆరోపించారు. ఇది రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేసు విచారణలో ఉందని, దీనిని విచారణకు స్వీకరించిన న్యాయస్థానం ప్రతివాదులందరికీ కౌంటర్లు దాఖలు చేయాలని నోటీసులు కూడా జారీ చేసిందని జగన్ గుర్తు చేశారు. విషయం న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పుడు, ప్రభుత్వం ఏపీఎండీసీని బాండ్ల జారీకి అనుమతించడం ఎంతమాత్రం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. “రాష్ట్ర భవిష్యత్తును, భారత రాజ్యాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం వ్యవహరించడం తీవ్ర విచారకరం” అంటూ వైసీపీ అధినేత జగన్ తన ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

## పేరంట్స్‌ను వదిలేసిన వారికి బుద్ధిచెప్పిన ఆర్డీఓ

**కడప :** ఆస్తులు చేతికి వచ్చే వరకు అమ్మానాన్న ఆస్తులు చేతికి వచ్చిన తర్వాత మూసలోళ్లు చేతకాని వాళ్లు అయిపోతున్నారు. వృద్ధాప్యంలో వారిని సరిగా చూసుకోవాల్సిన బిడ్డలు పట్టించుకోని ఘటనలు చాలా చూశాం. అలాంటి బిడ్డలకు గట్టిగా బుద్ధి చెప్పారు జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ. ఆస్తులు ఉన్నా లేకపోయినా కన్నవాళ్లను చూసుకోవడం పిల్లల బాధ్యత అని చెప్పుకొచ్చారామె. ప్రొద్దుటూరుకు చెందిన మాలేపాటి మోహన్‌రావు, గౌరమ్మ దంపతులు ఏదో చిన్న వ్యాపారం చేసి డబ్బులు కూడబెట్టారు. ఐదుగురు కుమార్తెలకు పెళ్లిళ్లు చేశారు. వయోభారంతో వ్యాపారం సాగడం లేదు. దీంతో దాన్ని ఆపేశారు. తమను సాకుతారన్న ఆశతో రంగయ్యగారి సత్రంవీధిలో ఉన్న ఇంటిని ఏడాది క్రితం పిల్లలకు రాసి ఇచ్చేశారు. ఈ మేరకు గిఫ్ట్ డీడ్ రాసి ఉంచారు. ఆస్తి తమ చేతికి రావడంతో కుమార్తెలు తమ నిజస్వరూపం చూపించారు. తమ పేరు మీద ఆస్తి వచ్చేసరికి తల్లిదండ్రులను పట్టించుకోవడం మానేశారు. తిండి కూడా పెట్టడం లేదు. వాళ్ల అనారోగ్య సమస్యలకు మందులు కూడా ఇవ్వకుండా హింసించారు. వేరే గత్యంతరం లేకపోవడంతో ఆ ముసలిదంపతులు స్వచ్ఛంద సంస్థలు, ఇరుగుపొరుగువారి సహాయంపై ఆధారపడ్డారు. వాళ్లు వేస్తే తినడం లేదంటే పస్తులు ఉంటున్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

సోమవారం 23 జూన్ 2025




www.viswamvoice.com

# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన పోలీసులు

**కాకినాడ, సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ టెంపుల్ స్ట్రీట్ నందు ఉన్న “ జోయా లూకాస్ జ్యువెలరీ షాపింగ్ మాల్” నందు పనిచేస్తున్న వర్కర్స్ కు, సెక్యూరిటీ సిబ్బందికి మరియు సాధారణ ప్రజలకు, ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ పైన, సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించిన కాకినాడ ట్రాఫిక్-1 పోలీసులు



ట్రాఫిక్ రూరల్స్ పై అవగాహనలో భాగంగా

1) మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,

2) మోటార్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ వారు జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని.

3) రాష్ అండ్ నెగ్లిజెన్స్ గా డ్రైవ్ చేయరాదని, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని,

4)సెల్ ఫోన్లో మాట్లాడుతు డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా పాటించాలని

5) ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని.

6) షాప్ కు వచ్చు సిబ్బంది తమ వాహనాలను మరియు షాపు కు వచ్చు వినియోగదారుల వాహనాలను సెల్లార్ లో పార్కింగ్ ప్రదేశం నందు పెట్టుకోనెల చూడాలని.

7) సెక్యూరిటీ సిబ్బంది ట్రాఫిక్ నకు ఎటువంటి అంతరాయం కలగకుండా వాహనాలను పార్కింగ్ చేయించాలని,

8) ఎమ్ వి యాక్ట్ కొత్త చట్టం ప్రకారం తప్పు చేసిన వాహన దారులకు భారీ జరిమానాలు విధించబడునని తెలియజేయడం జరిగినది.

సైబర్ నేరలలో భాగముగా

1) ఆన్లైన్ మోసాలు,

2) ఫేక్ లోన్స్ మోసాలు,

3) ఆన్లైన్ జాబ్స్/వర్క్స్

4) డిజిటల్ అరెస్టు

5) 112, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్నీసుపేట బ్యాంక్ సభ్యులకు 10శాతం డివిడెంట్ ఇస్తున్నాం

## బ్యాంక్‌ను ప్రజలకు మరింత చేరువ చేస్తాం... సమిష్టి కృషితోనే బ్యాంక్ అభివృద్ధి : ఇన్నీసుపేట బ్యాంక్ ఛైర్మన్ కోళ్ళ అచ్యుత రామారావు వెల్లడి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకమైన బ్యాంక్‌ల్లో ఒకటిగా నిలిచిన ఇన్నీసుపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ను ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా పనిచేస్తున్నామని ఆ బ్యాంక్ ఛైర్మన్ కోళ్ళ అచ్యుత రామారావు(బాబు) అన్నారు. ఇన్నీసుపేట కోఆపరేటివ్ బ్యాంక్ 107వ సాధారణ మహాజన సభ నేడు స్థానిక అల్యూమినియం అసోసియేషన్ హాల్‌లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సభ్యులకు బ్యాంక్ తరపున బహుమతులను ఆదివారం ఉదయం అసోసియేషన్ హాల్ వద్ద ఛైర్మన్ కోళ్ళ బాబు నేతృత్వంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి అందజేశారు. ఈ సందర్భంగా కోళ్ళ బాబు మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా సాధారణ మహాజన సభ నిర్వహించి, సభ్యుల సూచనలు, సలహాల మేరకు బ్యాంక్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. ఆర్‌బిఐ నిబంధనలను తు.చ తప్పకుండా అనుసరిస్తున్నామన్నారు. 9000



మంది సభ్యులుగా ఉన్న తమ బ్యాంక్ సర్వసభ్య సమావేశానికి సభ్యులు అధికంగా హాజరుకావడం జరుగుతుందన్నారు. సరైన గుర్తింపు కార్డులతో వచ్చిన సభ్యులను ప్రోత్సహించే విధంగా బ్యాంక్ పక్షాన బహుతులు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే 10 శాతం డివిడెండ్ ఇవ్వడానికి నిర్ణంచామన్నారు. తమ బ్యాంక్ 4బ్రాంచ్‌లతో పనిచేస్తుందని, ప్రజలకు మరింత చేరువ చేసేందుకు మరిన్ని బ్రాంచిలు ఏర్పాటుకు సర్వసభ్య సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎటిఎంను కూడా అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ ఛైర్మన్ గేడి అన్నపూర్ణరాజు, డైరెక్టర్‌లు ఆదిరెడ్డి శ్రీనివాస్, అందనాపల్లి సత్యనారాయణ, కురుమిల్లి శాంతి స్వరూప్, కటారి శ్రీనివాసకన్నా, నారపురెడ్డి (సన్ని),జామి వెంకటరమణ మూర్తి, పొడిపిరెడ్డి శివ, పంచకట్ల శివప్రసాద్, దాది సత్యనారాయణ, గుత్తుల భాస్కరరావు, ప్రొ డైరెక్టర్‌లు రెడ్డి సూర్యసుబ్రహ్మణ్యం, కటికి లీలాకృష్ణ, బ్యాంక్ సీఇవో పాలకోడేటి రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హెయిర్ ట్రాన్స్పుటేషన్ హెయిర్ గ్రోత్ రంగాలలో ప్రజల ఆదరణ

## రాజమండ్రిలో వైభవంగా శ్రీతేజ స్కిన్ మెడ్ హాస్పిటల్ ప్రారంభం : తక్కువ ఖర్చుతో వారి సమస్యలకు సొల్యూషన్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రిలో డాక్టర్ శ్రీతేజ స్కిన్ మెడ్ హాస్పటల్లో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, భువనేశ్వర్, చెన్నై, విశాఖపట్నం మహానగరాలతో పాటు 6వ బ్రాంచ్ గా రాజమండ్రి దానవాయిపేటలో ప్రారంభించడం తనకంత సంతోషంగా ఉందని ముఖ్య అతిథి గా పాల్గొన్న కె వి టీ రమేష్(ఎడ్-బి ఎన్ ఐ విశాఖపట్నం) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ తమిళనాడులో కూడా శ్రీతేజ స్కిన్ బ్రాంచ్లు ఉన్నాయని సుమారు పది సంవత్సరాల అనుభవంతో ఈ హాస్పిటల్ యాజమాన్యం ముందుకు సాగుతుందని ప్రజలు ఆదరించడం వల్లే ఇది సాధ్యపడిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఫౌండర్ శ్రీతేజ మాట్లాడుతూ హెయిర్ ట్రాన్స్పుటేషన్ హెయిర్ గ్రోత్ రంగాలలో ప్రజల ఆదరణను పొంది తక్కువ ఖర్చుతో వారి సమస్యకు సొల్యూషన్ చూపుతున్నామని శ్రీతేజ తెలిపారు. ఇక తలపై జుట్టు రాదు అనే వ్యక్తులకు కూడా మా ట్రీట్మెంట్ ద్వారా జుట్టు వచ్చేలా చేసామని, రాజమండ్రి చుట్టుపక్కల ప్రాంతాల వారు హెయిర్ సమస్యలతో ఉంటే శ్రీతేజ స్కిన్ మెడ్ హాస్పిటల్ ను సంప్రదించి






ప్రాబ్లమ్స్ కు సొల్యూషన్ తప్పనిసరిగా దొరుకుతుందన్నారు. దేశవ్యాప్తం గా 100 బ్రాంచ్ లు తెరిచే లక్ష్యంతో మేము ప్రారంభించా మని ఆమె అన్నారు. స్కిన్ ప్రాబ్లమ్స్ వల్ల కలిగే ఇబ్బందులు వివరించారు. 30 సంవత్సరాల దాటగానే ప్రస్తుత కాలుష్య పరిస్థితుల రీత్యా జుట్టు రాలిపోవడం బట్ట తల రావడం ఎక్కువగా మారాయని ఆవిడ తెలియజేశారు. హెయిర్ ట్రాన్స్ప్లాంటేషన్, బట్టతల రావడం, జుట్టు ఊడడం, ఎటువంటి సమస్యలకైనా తక్కువ ఖర్చుతో నాణ్యమైన ట్రీట్మెంట్ ఇస్తామని డాక్టర్ శ్రీతేజ తెలిపారు. స్కిన్ ప్రాబ్లం ఉన్నవాళ్లు యూట్యూబ్ లో సోషల్ మీడియాను ఫాలో అవుతున్నారని, అంతకన్నా ముందు మొదటగా డెర్మిటాలజిస్ట్ కన్సల్ట్ అవడం ఉత్తమమని ఆమె సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శేఖర్ డాక్టర్ శ్రీకర్, కేవీటి రమ, మిథున్, కె. అలేఖ్య హాస్పటల్ యాజమాన్యం స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పాశాలమ్మ అమ్మవారి నైవేద్య భోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ముగింపు సందర్భంగా బొల్లి సుబ్బారావు, చిట్టూరి రంగారావు, అబ్బులు చౌదరి, రమేష్, శ్రీనివాస్ ల ప్రత్యేక ఆహ్వానం మేరకు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అమ్మవారి నైవేద్య భోజనాల్లో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యంత ఖరీదైన యోగా దినోత్సవంగా మార్చిన మోదీ సర్కార్

## - రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ మేడా శ్రీనివాస్ విమర్శ

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్యామ్నాయం ఒక్కటే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కు శ్రీ రామ రక్ష అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తెలిపారు. జూన్ 21వ తేదిన ప్రపంచ యోగా దినం ను కూడా రాజకీయ క్రీడలో బాగం చేసుకుని అత్యంత ఖరీదైనదిగా యోగా ఆరోగ్య సూత్రాన్ని మార్చిన ఘనత మోదీకే దక్కుతుంది .జూన్ 21 కు సుమారు 10 రోజులు ముందుగా విశాఖపట్నం కేంద్రంగా మోదీ పర్యాటన మేరకు బారిగా ప్రచార హంగామా సృష్టించారు . ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది లేకుండా అందరిని ముందుగా విశాఖ తరలించి పాలనను గాలికి వదిలేశారు.యోగా డే కు సంబంది మోదీ సర్కార్ ప్రజా ప్రయోజనం చెప్పగలదా ! జూన్ 18 వ తేది నుండి ప్రైవేట్ , కార్పొరేట్ విద్యా సంస్థల నుండి అధికారికంగా బస్సులు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని విద్యార్థులను , కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేసారు . స్కూళ్లకు, కాలేజీ లకు సొంత రవాణాలో విద్యార్థుల తల్లి దండ్రులు ఏర్పాట్లు చేసుకోవటం ఎంత కష్టమైనదో చంద్రబాబు కూటమి ఆలోచించిందా ! ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళు, కాలేజీలు ముందుగానే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి బస్సు రవాణా సొమ్ములు వసూలు చేసారు . అలాంటప్పుడు మోదీ రాజకీయ ప్రచారానికి బస్సులు మళ్లీస్తే 18 వ తేది నుండి 21 వ తేది వరకు విద్యార్థుల ప్రైవేట్ రవాణాకు ఛార్జిల బారం ఎవరు బరాయిస్తారు. అమ్మ వడి పేరుతో పడిన సొమ్ములను ఈ రకంగా దోచుకోవడం ప్రభుత్వానికి మంచి పరిణామాలు కావు. యోగా దినోత్సవం వంటి పేర్లుతో మోదీ సర్కార్ కాల యాపన పాలనతో 5 ఏళ్లు మమా అనిపిస్తు ప్రజల దృష్టి మళ్లీస్తుంది . నిజంగా మోదీ సర్కార్ కు చిత్తశుద్ధి వుంటే



మానవ హక్కుల దినోత్సవం , మహిళా భద్రత వారోత్సవం, పౌష్టిక ఆహార భద్రతా రోజులు, సుపరిపాలన దినం వంటి అధికారిక దినోత్సవాలని నిర్వహించాలి . ఆ సత్తా మోదీ సర్కార్ , చంద్రబాబు కూటమి లకు వుందా ! ఖరీదైన యోగా దినోత్సవాన్ని పురష్కరించుకుని కొట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ఖజానాకు నష్టం చేకూర్చారు.మోదీ ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన ప్రతిసారి ఆంధ్ర రాష్ట్రానికి ఇప్పకటికి సుమారు 2000 కోట్లు వృధా అయ్యి వుంటుందని , ప్రధాని మోదీ కారణంగా రాష్ట్రానికి ఒరిగింది ఏమి ఉండటం లేదు . మోదీ ప్రచార ఆర్బటాలకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వానికి మిగిలేది అప్పులు. మోదీకి మాత్రం ఖరీదైన ప్రచారాలు మిగులుతున్నాయి.విశాఖ లో నిర్వహించిన యోగా దినోత్సవానికి విచ్చేసిన మోదీ రాష్ట్ర రాజధానిగా పేర్కొంటున్న అమరావతి లో కాకుండా విశాఖలో ఎందుకు నిర్వహించారో చెప్పగలరా ! మోదీకి యోగా పై నిజంగా చిత్తశుద్ధి వుంటే అర్హత గల యోగా పట్టభద్రులకు ఆ కోటాలో ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదర్శన్ని నిరూపించుకోవాలి. ప్రచారం మొత్తం యోగా దినోత్సవం ముసుగులో జరిపి అంతర్గతంగా జరిగింది మొత్తం కార్పొరేట్ వ్యాపారం అని గుసగుసలు వినిపిస్తున్నాయని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు. ఈ సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు . ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ దుడ్డే సురేష్ ,వర్ధనపు శరత్ కుమార్ ,కారుమూరి యుగంధర్ , దుడ్డే త్రినాద్ ,వాడపల్లి జ్యోతిష్ , సుంకర వెంకట భాస్కర రంగారావు , వల్లి శ్రీనివాసరావు , వట్టి శ్రీనివాసరావు, చల్లా సాంబశివరావు, చల్లా వంశీ , మాసా అప్పాయమ్మ , మాసా సుభద్ర , మాసా విజయ్, మాసా రోజా , తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో రామచంద్రపురం డివిజన్లోని గ్రామాలు

### కొద్దిపాటి వర్షానికి కరెంటు కోతలు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం డివిజన్ లో కొద్దిపాటి వర్షానికే కరెంటు కోతలుపెడుతున్నారు. అకారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేత పట్ల అంధకారంలో ప్రజలు విల విల లాడుతున్నారు. గత కొన్ని రోజులుగా చిన్న చినుకుకే ఉలుక్ పడే విద్యుత్ వెలుగు దీపాలు అంధకార పరిస్థితి . మెయింటినెన్స్ పేరున అనేక వర్కులు చేస్తున్న ఈ పరిస్థితి కారణం ఏమిటో ఎవరికీ తెలియనివ్వని విద్యుత్ అధికారుల నిర్వహణ.. 24 గంటలు కరెంటు అంతరాయం ఉండదంటూ గవర్నమెంట్ ఎన్ని చెప్పినా మండపేట విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం,, విద్యుత్ వినియోగదారులపై చులకనగా కనబడుతూనే ఉంది.. తుపాన్లు వచ్చిన ఇంత అంతరాయం ఉండదని ఈ నిర్లక్ష్యం ధోరణితో పిక్ లోడ్ కారణంగా విద్యుత్ వినియోగదారులు ఈ గోడు ఎవరికి చెప్పుకోలో తెలియని పరిస్థితిలో విద్యుత్ వినియోగదారుల్లో పరిస్థితి.. విద్యుత్ అధికారులు తన సొంత లాభాల కోసం మెయింటినెన్స్ వర్కులు చేస్తున్నారే తప్ప ప్రజలు పరిస్థితిని పట్టించుకునే టట్లు కనబడట్లేదని వాపోతున్న వినియోగదారులు.. మెయింటినెన్స్ వర్కులపై ఎవరు కంప్లైంట్ చేసిన.దానికి సంబంధించిన ఏ విషయమైనా విద్యుత్ విజిలెన్స్ కూడా నోరు మూసుకునే పరిస్థితి కనబడుతుందని అంటున్నారు.. విద్యుత్ అధికారులు అక్రమాల అడ్డాగా మండపేట నియోజకవర్గంలో మెయింటినెన్స్ పేరున అక్రమాల దందా వలనే ఈ ఫేక్ లోడ్ పరిస్థితులు ఏర్పడుతున్నాయి అంటున్న ప్రజలు.. పైసా మే పరమాత్మ అన్న సందన ఉన్న మండపేట నియోజకవర్గంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ పరిస్థితి.

## తాళ్లరేవు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం

### నారుమడుల రైతుల్లో ఆందోళన

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. ఆదివారం అర్ధరాత్రి సమయంలో వచ్చిన విపరీతమైన గాలి వానకు స్థానికంగా ఉన్న రైతులు ఆందోళన చెందారు. కొందరు రైతులయితే నారు మడులు చదును చేసుకుని ఆదివారం ఉదయాన్నే విత్తనాలు చల్లుకుని మడులు రెడీ చేసుకున్నారు. అకస్మాత్తుగా ఆదివారం రాత్రి వచ్చిన వర్షాలకు రైతుల్లో ఆందోళన నెలకొంది.

## వాసవీ రాక్ కపుల్ సమాజానికి సేవలు.. అభినందనీయం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వాసవీ క్లబ్ కెసిజిఎఫ్ రాక్ కపుల్ చేపడుతున్న సేవలు అభినందనీయమని వాసవీ గోల్డెన్ కెసిజిఎఫ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసెడెంట్ కొల్లపూడి కల్యాణి అన్నారు. వాసవీ రాక్ కపుల్ ఆధ్వర్యంలో నేడు దావున్ టూ డస్క్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సరస్వతీ ఘాట్ వద్ద పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.రాక్ కపుల్ ప్రెసిడెంట్ తొంటెపు నీరజ ఉదయ్ అధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా సరస్వతి ఆలయానికి వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్‌లు రెండు బహుకరించారు. పిల్లలకు పుస్తకాలు పంపిణీ, ఒక రైతుకు ఆర్థిక సాయం, గోసేవా, సరస్వతీ ఘాట్‌లో గరిక స్థంభం ప్రతిష్ట వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కొల్లపూడి కల్యాణి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ సంస్థ నిబంధనలు మేరకు రాక్ కపుల్స్ క్రమపద్ధతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో క్లబ్‌ను సేవా కార్యక్రమాల్లో మరింత ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. గౌరవ అతిధిగా పాల్గొన్న ఇంటర్నేషనల్ ప్రొగ్రాం కో కన్వీనర్ ఎన్‌ఎస్‌పి రాజేష్ మాట్లాడుతూ రాక్ కపుల్ సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవియన్ కపుల్ రీజీయన్ ఛైర్మన్ నూలి వివెన్ఎల్ స్వామీ, రాక్ కపుల్ సెక్రటరీ వెంట్రాప్రగడ లతా మూర్తి, కోశాదికారి మండ జాన్సీ నరేష్, పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మాటల మాంత్రికుడు పాత్రో



తెలుగు చిత్ర సీమ లో చెరగని సంతకం గణేష్ పాత్రో. సిని మాలను బట్టి, పాత్రలకు సమయోచితంగా, సందర్భాను సారంగా మాటలు రాయడంలో ఆయనకు ఆయనే సాటి. దర్శకుడి ఆలోచనలను అర్థం చేసుకుని, అందుకు అను గుణంగా సంభాషణలు రాయడం అన్నది మామూలు విషయం కాదు. అంత సులువు కానే కాదు. దర్శకుని మనోభావాలు ప్రతిబింబించేలా రచయిత సంభాషణలు రాస్తేనే సదరు సినిమా ప్రేక్షకుల ఆదరాన్ని చూర గొంటున్న దన్న మాట యదార్థం. కొందరు దర్శకులకు, కొందరు రచయితలతో కలిసి పనిచేయడం చాలా అనుకూలంగా ఉంటుంది. బహుశా, ఈ కారణంగానే చాలామంది రచయితలకు ఎక్కువ మంది దర్శకులతో పనిచేసే అవకాశం దొరకదు. కానీ, గణేష్ పాత్రోకు తన సినీ రంగ కలిసి చేసిన ప్రయాణంలో దర్శకులందరూ వైవిధ్యాన్ని కోరుకునే వారే. వెండితెర మీద తమదైన ముద్ర వేదుకున్న వారే. బాల చందర్ తో పాటు, సింగీతం శ్రీనివాసరావు, క్రాంతికుమార్ వంశీ, కోడి రామకృష్ణ, ఇంకా నేటితరం దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఎవరి శైలి వాళ్ళది. తెలుగు వెండితెరపై ఎవరి ప్రత్యేకత వారిది. వారు కోరుకున్న విధంగా, వారి అభిరుచులకు అనుగుణంగా సంభాషణలు రాసి మెప్పించిన ఘనత మాత్రం గణేష్ పాత్రోదే. గణేష్ పాత్రో కథలు, నాటికలు సమకాలీన పరిస్థితులకి, మధ్య తరగతి కుటుంబాలలోని మనుషుల అంతరంగాలు, సంఘర్షణలకు ప్రతి బింబాలుగా నిలుస్తాయి. అందుకే దర్శకులు నిర్మాతలు ఆయన రచనలు ఇష్ట పడ్డారు. ప్రేక్షకులు ఆదరించారు.గణేష్ పాత్రో పేరు చెప్పగానే వెంటనే గుర్తుకు వచ్చే మరో పేరు కె. బాలచందర్. పందొమ్మిది వందల డెబ్భై, ఎనభై దశకాల్లో తెలుగు తెరమీద బాలచందర్, పాత్రో కాంబినేషన్ విజయాల పరంపర కొనసాగించు కుంది. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన ప్రతి చిత్రానికి తెలుగులో గణేష్‌పాత్రోనే సంభాషణలు రాశారు. బాల చందర్ తమిళ ఆలోచనలకు అచ్చ తెలుగు మాటలను అద్దిన రచయిత గణేష్ పాత్రో. అందుకే కాబోలు బాలు, స్వప్న, జానీ, సుహాసిని, బుచ్చిబాబు, విద్య, బేబీ.. ఈ పాత్రలేవీ కూడా పరభాషా దర్శకుడు సృష్టించినవన్న భావన కలగదు. సినిమాకు స్థానికత అద్దడంలో సంభాషణలది కీలక పాత్ర. బాలచందర్ దర్శకత్వం వహించిన మరో చరిత్ర, గుప్పెడు మనసు, ఆకలి రాజ్యం, రుద్ర వీణ, ఇది కథకాదు లాంటి పలు చిత్రాలు గణేష్ పాత్రోకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. దర్శకుడు కే.బాల చందర్‌తో గణేష్‌పాత్రో అనుబంధం విడదీయ రానిది. అందుకేనేమో బాలచందర్ మరణించిన రెండు వారాలకు గణేష్ పాత్రో ఆయనను అనుసరించి వెళ్లడం గమనార్హం. సీనియర్ దర్శకుడు కోడి రామకృష్ణ, గణేష్ పాత్రోల కలయికలో 40 చిత్రాలు తెరకెక్కడం విశేషం. ముఖ్యంగా భార్గవ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత దివంగత ఎస్ గోపాల్ రెడ్డికి ఆస్థాన రచయితగా గణేష్ పాత్రో వ్యవహరించారు. అలాగే, ప్రముఖ దర్శకుడు క్రాంతి కుమార్‌తో కలసి పలు చిత్రాలకు పనిచేశారు. గణేష్‌పాత్రో స్వాతి చిత్రానికి 1983లో, రుద్రవీణ చిత్రానికి గాను 1988లో ఉత్తమ నంది అవార్డులను అందుకున్నారు. మయూరి చిత్రానికి గాను ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా నంది అవార్డును దక్కించు కున్నారు. 2009లో ఆయన అభిమానంగా ప్రేమించే అక్కినేని నాగేశ్వరరావు పురస్కారాన్ని, 2013లో మనసు కవి ఆత్రేయ బిరుదును అందుకున్నారు. గణేష్ పాత్రో విజయ నగరం జిల్లా పార్వతీ పురంలో 1945 జూన్ 22న ఆది లక్ష్మీనారాయణ పాత్రో, సూర్యకాంతం దంపతులకు జన్మించారు. గణేష్ పాత్రో తండ్రి, పార్వతీపురం దగ్గర ఒక చిన్న గ్రామానికి కరణంగా పనిచేసేవారు. గణేష్ ప్రాథమిక విద్య అక్కడే సాగింది. పార్వతీ పురంలో ఉన్నత చదువులు చదువుతూ, నాటకాలలో నటించడం ప్రారంభిం చారు. పాఠశాల పుస్తకాలతో పాటు సాహిత్యాన్ని కూడా చదవటం ప్రారంభించారు. పీ.యూ.సి పూర్తయిన తర్వాత పై చదువులకు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చేరారు. అక్కడ విశ్వ విద్యాలయ సాంస్కృతిక సంఘానికి జాయింట్ సెక్రటరీగా నాటకాలు వ్రాయటం, వాటిని రంగస్థలంపై ప్రదర్శించడం ప్రారంభించారు. చిన్నప్పటి నుంచే నాటకాలు రాయడం, నటనపై గణేశ్ పాత్రో ఆసక్తి పెంచుకున్నారు. 'పావలా', 'కొడుకు పుట్టాల', 'ఆలోచించండి' వంటి పలు నాటకాలతో రచయితగా ప్రాచుర్యం పొందారు. ఇందులో 'కొడుకు పుట్టాల' నాటకానికి అంతర్జాతీయ పురస్కారం లభిం చింది. ఈ నాటకం పలు భాషల్లో అనువాదం కావడంతో పాటు ఆకాశవాణి, దూరదర్శన్ లలో ప్రసారమై, పాత్రో కు గుర్తింపు తెచ్చాయి. 1970 ప్రాంతంలో రచన ప్రారంభించిన గణేష్ పాత్రో అయిదేళ్ళ కాలంలో ప్రథమ శ్రేణి నాటక కర్తగా పేరు తెచ్చుకున్నారు. రచనలు చాలా తక్కువే అయినా, వ్రాసిన ప్రతి నాటిక, నాటకము రంగస్థలం మీద రక్తి కట్టి రసజ్ఞుల మెప్పు పొందింది. కథా వస్తువును పరి గ్రహించడంలో, కథనంలో, పాత్ర చిత్రణలో, సన్నివేశాల మేళవింపులో, మాటల కూర్పులో నిత్య నూతన పరిమళాన్ని వెదజల్లిన ప్రతిభాశాలి గణేష్ పాత్రో. సంఘటనల ద్వారా సమస్యను శక్తివంతంగా ఆవిష్కరించటం అయన రచనా విధానంలో ప్రత్యేకత. మృత్యుం జయుడు, తెరచి రాజు, తరంగాలు, అసుర సంధ్య నాటకాలూ, కొడుకు పుట్టాల, పావలా, లాభం, త్రివేణి, ఆగండి! కొంచెం ఆలోచించండి మొదలైన నాటికలు తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని దోచుకున్న ఉత్తమ రచనలు. 1970 నుండి 1990ల వరకు అనేక సినిమాలకు సంభాషణలు, కథను సమ కూర్చారు.125కు పైగా చిత్రాలకు కథలు, మాటలను అందించారు. పదిహేనేళ్ళ విరామానంతరం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాకు సంభాషణలు సమకూర్చారు. "హలో గురూ ప్రేమ కోసమేరా ఈ జీవితం"... నిర్ణయం సినిమాలో పాట రాశారు. అదే ఆయన సంభాషణలు రాసిన చివరి చిత్రం. ఆయన సినీ సంభాషణలు సమకూర్చిన చిత్రాల్లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నిర్ణయం, సీతారామయ్య గారి మనవరాలు, రుద్రవీణ, తలంబ్రాలు, ప్రేమించు పెళ్ళాడు, మయూరి, మనిషికో చరిత్ర, గుప్పెడు మనసు, ఇది కథ కాదు, మాపల్లెలో గోపాలుడు ఇలా పలు హిట్ చిత్రాలు ఉన్నాయి.

# ఎరువుల వాడకంతో
# ఆరుద్రపురుగు కనుమరుగు

దేవతలకు, వరుణ దేవుడికి ప్రతిరూపంగా, తమకు శుభ సూచకంగా రైతులు భావించే, ఆరుద్ర పురుగులు క్రమేపీ కనుమరుగు అవుతున్నాయి.. ఆరుద్ర నక్షత్రములలో ఆరవది. రాశి చక్రములలో, "ఆరుద్ర" నక్షత్రం యొక్క నాలుగు పాదములు, "మిధున (జెమిని) రాశికి చెందుతాయి. వ్యవసాయ పనులు ప్రారంభించ దానికి, "ఆరుద్ర కార్తె" అనుకూలమైనది. ఈ కార్తెలో మాత్రమే కనబడేది ఆరుద్ర పురుగు. ఇది మొఖమల్ బట్టను చుట్టుకున్నట్లుగా ఉండి, ఎర్రగా బుర్రగా, బొద్దుగా ఉంటుంది. అందంగా ఉండే ఈ పురుగు పంటలకు ఎలాంటి హానీ చేయదు. ఏడాదికి ఒకసారి మాత్రమే ప్రత్యక్షమౌతుంది. "ఇట్టే వచ్చి, అట్టే మాయమౌతావు, ఆరుద్ర పురుగుకు మల్లే." అని తెలుగు నాట, ఒక జాతీయము మిగుల ప్రాచుర్యములో ఉంది. ఆరుద్ర పురుగును కొన్ని చోట్ల "పట్టు పురుగు" అనీ, "చందమామ పురుగు " అనీ, "లేడీ బర్డ్" అనీ, "ఇంద్రగోప పురుగు" అని కూడా అంటారు. ఇలా చాలా పేర్లను కలిగి ఉన్న ఈ పురుగు చూడటానికి అరంగుళం సైజులో ఉండి, ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముట్టుకుంటేనే – అత్తిపత్తి చెట్టు ఆకుల్లా ముడుచుకు పోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద, కొన్నిచోట్ల ఇసుక నేలల్లో, పచ్చగడ్డి కాసింత ఉన్న చోట్లలో, విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే, బిల బిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపిస్తాయి. బీడువారిన నేలపై తొలకరి జల్లులు పడగానే, బిలబిలమంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వస్తాయి. అలా ఆరుద్ర పురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయనీ, రైతన్నలు వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు. ఆరుద్ర పురుగులకు రైతులకు అవినాభావ సంబంధం ఉంది. వీటిని ఏ రైతు చంపడు, ఎవ్వరినీ చంపనీయడు... వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైంది. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర. అందుకే దాన్ని "ఆరుద్ర పురుగు " అంటారు. ఇవి ప్రకృతి నేస్తాలు. చూడ ముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగు ఆగమనాన్ని రైతులు "శుభసూచకం"గా భావిస్తారు. ఇక వ్యవసాయం పనులు మొదటు పెట్టుకోవచ్చని ఆనందంగా పొలాలకేసి మళ్లుతారు. గ్రామాల్లో ఈ పురుగులు కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు. ఆరుద్ర పురుగుల దర్శనంతో, ఆ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు పడుతాయని సంకేతం. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయనే ధీమా రైతుల్లో నెలకొంటుంది. ఇసుక నేలల్లో, బొరియలు



చేసుకుంటూ, అందులోనే జీవిస్తూ, తొలకరి వర్షాలకి బయటకి వస్తాయి. ఇవి నేలలోని సూక్ష్మ క్రిముల్ని పట్టి తింటూ, రైతులకి మేలు చేస్తాయి. ఇవి అలా బయటకి వచ్చినప్పుడు వర్షానికి. తడిసిన నల్లని భూమి మీద, ఆకుపచ్చని గీతల్లాంటి గడ్డి మీద ఎర్రని చుక్కలు అద్దినట్లుగా కనిపిస్తాయి. ఆ దృశ్యం ఎంతో హృద్యముగా ఉంటుంది. ఇవి మృదువుగా వుండి ముట్టుకుంటే వెల్వెట్ వస్త్రంలా మెత్తగా అనిపిస్తాయి. చూడగానే పట్టుకోవాలని అనిపించెంతగా, ముద్దుగా అందంగా కదిలే బొమ్మల్లా ఉంటాయి. పురుగులంటే భయపడే చిన్న పిల్లలు సైతం ఈ ఆరుద్ర పురుగుల్ని పట్టుకుంటారు. ముట్టుకుంటే చాలు అవి ముడుచు కుంటాయి. కొంత సేపటికి, ఏ కదలికా లేకుండా ఉంటే మెల్లగా నడవడం మొదలు పెడతాయి. అయితే ఆరుద్ర పురుగులు నెమ్మదిగా అంతరించే దశకు చేరుకుంటున్నాయి. పొలాల్లో మితిమీరిన క్రిమిసంహారక మందులు వాడకం దీనికి ముఖ్య కారణం. ఈమధ్య కాలంలో మరో ప్రమాదకరమైన ధోరణి ఛత్తీస్ గడ్ మరియు తెలుగు రాష్ట్రాల్లో చోటు చేసుకుంటున్నది. ఈ పురుగుల్ని కిలోల లెక్కన కొనే ఏజెంట్లు బయలు దేరారు. వీటి నుంచి సేకరించే నూనెను పక్షవాతం రోగులకు వాడే తైలం లోనూ, లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఆయుర్వేద మందుల తయారీలోనూ వాడుతున్నారని చెపుతారు. అరబ్ దేశాలలో కూడా ఈ పురుగుల్ని వాడుతారు. మనిషి వెదజల్లుతున్న కాలుష్యం, పురుగుల మందుల వల్ల – ఊరపిచ్చుకల, మరికొన్ని జీవాల వలే, ఇవి కూడా కనిపించకుండా పోయే పరిస్థితులు నెలకొన్నాయి.

# యోగా విరామ బటన్

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ నగరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది పాల్గొన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విచ్చేసి.. యోగాంధ్రలో పాల్గొన్నారు. యోగా కేవలం వ్యక్తిగత సాధన మాత్రమే కాకుండా, ప్రపంచ భాగస్వామ్యానికి మాధ్యమంగా మారాలని, ప్రతి దేశం, సమాజం యోగాను తమ జీవన విధానంలో, ప్రభుత్వ విధానంలో భాగంగా చేసుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, యోగా కేవలం వ్యాయామం కాదని, అదొక జీవన విధానమని అన్నారు. "యోగా అంటే సరళంగా చెప్పాలంటే కలపడం. ఇది ప్రపంచాన్ని కలిపింది" అని ఆయన తెలిపారుయోగా ప్రపంచాన్ని కలిపింది. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. ఇది మనతోనే సాధ్యమైంది. ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది జీవనశైలిని యోగా మార్చింది. నేవీకి చెందిన నౌకల్లో యోగాసనాలు వేస్తున్నారు. యోగా అందరి కోసం. ప్రగతి, ప్రకృతి సంగమస్థలి విశాఖ నగరం. చంద్రబాబు, పవన్, లోకేష్‌కు అభినందనలు. వన్ ఎర్త్.. వన్ హెల్త్ థీమ్‌తో ఈ సారి యోగా డే జరుపుకుంటున్నాం. ప్రపంచంతో మనం అనుసంధానం కావడానికి యోగా ఉపయోగపడుతుంది.అందరి క్షేమమే నా కర్తవ్యమని భారతీయ సంస్కృతి నేర్పుతుంది. ప్రపంచం ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితుల్లో యోగా శాంతికి తోడ్పడుతుంది. యోగా మనలో మానవత్వం పెంచుతుంది. వ్యక్తిగత క్రమశిక్షణకు యోగా ఒక అద్భుత సాధనం. నేను నుంచి మనం అనే భావనకు తీసుకెళ్లే ఆయుధం. ఒబేసిటీ అనేది ప్రపంచానికి పెద్ద సమస్య. తీసుకునే ఆహారంలో నూనె పదార్థాలను 10 శాతం తగ్గించాలి. యోగాను ఒక ఉద్యమంలా తీసుకెళ్లాలి. అందరికి యోగాతో ప్రతి రోజు మొదలవ్వాలి." అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాన మంత్రి మోదీ మాట్లాడుతూ, జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి భారతదేశం ఒక తీర్మానాన్ని సమర్పించిన రోజును గుర్తు చేసుకున్నారు. చాలా తక్కువ సమయంలో, ప్రపంచంలోని 175 దేశాలు మన దేశంతో నిలబడ్డాయి. నేటి ప్రపంచంలో ఈ ఐక్యత మరియు మద్దతు సాధారణ సంఘటన కాదు" అని ఆయన అన్నారు. సమకాలీన కాలంలో భౌగోళిక రాజకీయ అశాంతి మరియు ప్రాంతీయ అస్థిరతను ప్రస్తావిస్తూ, మోదీ "యోగా మనకు శాంతి దిశను ఇస్తుంది" అని అన్నారు. "మానవాళికి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం చేయడానికి మరియు తిరిగి సంపూర్ణంగా మారడానికి యోగా ఒక విరామ బటన్" అని ఆయన అన్నారు. యోగాను శతాబ్దాల నుంచి ఋషులు ఆచరిస్తున్నారు. ప్రస్తుతం, ప్రపంచం మొత్తం యోగా ప్రాముఖ్యతను అర్థం చేసుకుంది. దానిని అంగీకరించింది. నేడు, దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు యోగాభ్యాసం ద్వారా తమను తాము ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. యోగా బరువు తగ్గడానికి ఒక మార్గం మాత్రమే కాదు. యోగాభ్యాసం సమయంలో, అనేక రకాల ఆసనాలు, కార్యకలాపాలు చేస్తుంటారు. ఇది ఒక వ్యక్తికి శారీరకంగా, మానసికంగా ప్రయోజనం చేకూరుస్తుంది.క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శరీర నొప్పి, శరీర భంగిమ, అనేక ఆరోగ్య సమస్యలు మెరుగుపడతాయి. బహుశా అందుకే నేటి కాలంలో, పిల్లల నుంచి వృద్ధుల వరకు, ప్రతి ఒక్కరూ తమ ఫిట్‌నెస్ దినచర్యలో యోగాను చేర్చుకోవడానికి ఇష్టపడతారు. కానీ మీరు యోగా నుంచి నిజంగా ప్రయోజనాలను పొందుతున్నారో లేదో తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం. కాబట్టి ఈ వ్యాసంలో ఇప్పుడు మనం యోగా వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం.మీరు యోగాను క్రమం తప్పకుండా, సరిగ్గా సాధన చేసినప్పుడు, అది మీ శరీరం వశ్యతను మెరుగుపరుస్తుంది. మీ కీళ్ళు, కండరాలలో కదలిక పరిధి పెరుగుదలను మీరు గమనించవచ్చు. మీ కాలి వేళ్లను తాకడం, వెనుకకు వంగడం లేదా గతంలో కష్టంగా అనిపించిన భంగిమలను చేయడం మీకు సులభం అనిపించవచ్చుమీరు క్రమం తప్పకుండా యోగా సాధన చేసినప్పుడు, అది మీ శరీర భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇప్పుడు మీరు మీ భంగిమ గురించి ఎక్కువ ఆలోచించాల్సిన అవసరం లేదు. కానీ మీరు నిలబడటం లేదా నిటారుగా కూర్చోవడం అవసరం. మీ వెన్నెముక అమరిక మెరుగుపడుతుంది. మీరు వంగడం వంటి సమస్య నుంచి కూడా దూరం అవుతారు. అంతే కాదు, శరీర భంగిమ సరిగా లేకపోవడం వల్ల కలిగే మెడ నొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలను కూడా దూరం చేస్తుంది. యోగా సాధన ప్రారంభించినప్పుడు, కొన్ని రోజుల్లోనే మీలో మార్పును మీరు అనుభూతి చెందడం ప్రారంభిస్తారు. యోగా ఆరోగ్యానికి మేలు చేసినప్పుడు, కొన్ని సానుకూల మార్పులు కనిపించడం ప్రారంభిస్తాయి. ఉదాహరణకు, ఇది శరీర శక్తి స్థాయిని పెంచుతుంది. మీరు రోజంతా మరింత చురుకుగా ఉంటారు. మీరు త్వరగా అలసిపోయినట్లు లేదా బలహీనంగా అనిపించదు. యోగాభ్యాసం ప్రారంభించినప్పుడు, అది మీ జీర్ణవ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. మీ జీర్ణ అవయవాలకు మంచి మసాజ్ ఇచ్చే అనేక యోగాసనాలు ఉన్నాయి. ఇది రక్త ప్రసరణ, ఆక్సిజన్‌ను కూడా మెరుగుపరుస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఒక వ్యక్తి మలబద్ధకం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను తక్కువగా ఎదుర్కోవలసి ఉంటుంది. మీ ప్రేగు కదలిక మునుపటి కంటే మెరుగ్గా ప్రారంభమైతే, మీరు యోగాభ్యాసం నుంచి ప్రయోజనాలను పొందుతున్నారని అర్థం.



## కలెక్టరేట్లో యధావిధిగా ప్రజా సమస్య పరిష్కార వేదిక

**కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 22:** ఈనెల 23వ తేదీ సోమ వారం స్థాని కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) ద్వారా అర్జీ దారుల వినతులను స్వీకరించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివా రం ఒక ప్రకటనలో తెలి పారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం (పీజీ ఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ ప్రక్రియ చేపట్ట నున్నట్టు తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు మూడు రెవెన్యూ డివిజన్ ప్రధాన కేంద్రాలలోను 4 మునిసిపల్ ప్రధాన కార్యాలయాలలోనూ 22మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తార న్నారు. ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లాకలె క్టర్ తెలిపారు. అదేవి ధంగా అర్జీదారులు తమ అర్జీలను పిజిఆర్ఎస్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల పరిష్కార స్థితిగతు లు సంబంధిత సమాచా రం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా ఫోన్ చేసి సంప్రదించవచ్చునని తెలిపారు. కావున అర్జీదా రులు జిల్లా, డివిజన్, మండల నిర్దేశిత స్థాయిల లోనీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ఆశ్రయించి తమ తమ సమస్యలకు తగు పరి ష్కార మార్గాలు పొందాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## బండారు ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి వారు మెగా జాబ్ మేళాను ఈ నెల జాన్ 25 వ తేదిన ఏర్పాటు జిల్లా అధికారి డి. హరి శేషు



**కొత్తపేట జూన్ 22. విశ్వం వాయిస్ న్యూస్.** కొత్తపేట పరిధిలోని కాపు కళ్యాణ మండపం లో కొత్తపేట శాసన సభ్యు లు బండారు సత్యానంద రావు ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి వారు మెగా జాబ్ మేళాను ఈ నెల జాన్ 25 వ తేదిన ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధికారి డి.హరి శేషు తెలిపారు. జిల్లా అధికారి మాట్లాడుతూ కొత్తపేట ప్రాంత చుట్టుపక్కల నిరుద్యోగ యువతీ యువకులు పరిశ్రమలు సేవా రంగాల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకావాలని 11 కంపెనీలకు సంబంధించిన సుమారు 400 ఖాళీలు భర్తీ చేయడానికి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.యస్ యస్ సి, ఐ టి ఐ, ఇంటర్,డిగ్రీ, డిప్లొమా,పాలిటెక్నిక్, బీటెక్, ఎంబీఏ,ఎంఎస్సీ కెమిస్ట్రీ, చదివిన యువతి యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానంద రావు తెలియపరచారు. నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాకు సంబంధించిన తమ యొక్క సందేహాలను నివృత్తి చేసుకునేందుకు సంప్రదిం చాల్సిన సెల్ నెంబర్లు జోష్ణ స్కిల్ హబ్ కోఆర్డినేటర్,90008 31156,రాజేంద్ర ప్రసాద్ ప్లేస్మెంట్ ఆఫీసర్ 9704414 258.అని కంఠంశెట్టి శ్రీనివాసరావు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



కొత్తపేట జూన్ 22. విశ్వం వాయిస్ న్యూస్.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల 216వ నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందినట్లు హైవే పోలీస్ పెట్రోలింగ్ అధికారులు వెల్లడించారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం రావులపాలెం మండలం గోపాలపురం నుండి రాజమహేంద్రవరం వైపు ద్విచక్ర వాహనంపై మేక స్వామి నలుగురు కుటుంబ సభ్యులు వెళ్లి చుండగా వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో మేక స్వామి భార్య మంగతాయారు (38) తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు వెల్లడించారు.స్వామి, జాషువాతో పాటు రెండేళ్ల మార్గాన్ని యశ్వంత్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంపై మరిన్ని వివరాలు తెలియవలసి ఉంది. ఘటన స్థలానికి హైవే పెట్రోలింగ్ సిబ్బంది చేరుకుని ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చేశారు. దీనిపై ఆలమూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# చంద్రబాబు సారధ్యంలో పార్టీ సారథులు సైనికుల్లా పనిచేయాలి

**కొత్తపేట జూన్ 22. విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గం, కొత్తపేట, ఆత్రేయపురం,ఆలమూరు, రావులపాలెం మండలాలలో నూతన కమిటీలను ప్రకటించిన పరిశీలకులు కొత్తపేట నియోజక వర్గం ఆత్రేయ పురం, కొత్తపేట, ఆలమూరు , రావులపాలెం మండలాల బూత్ కమిటీలు, యూనిట్ కమిటీలు, క్లస్టర్, గ్రామ కమిటీలు, మండల పార్టీ కమిటీలు, అనుబంధ సంఘాలు ఎన్నిక ప్రక్రియ పార్టీ పరిశీలకుల సమక్షంలో జరిగింది.నూతనంగా ఎంపికైన వారిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.నూతనంగా ఎంపికైన పార్టీ సారథులు పార్టీ బాధ్యతలు సమర్ధవంతంగా పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన కోరారు కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, పెంకె వెంకటేష్, కొల్లాబత్తుల అప్పారా వు, ఆత్రేయపురం మండల పరిశీలకులు సూదా బాబ్జి, కొత్తపేట మండల పరిశీలకులు యరగటపు బాబ్జి, ఆలమూరు మండల పరిశీలకులు చిట్టూరి



శ్రీనివాస్, రావులపాలెం మండలం పరిశీలకులు మొల్లేటి శ్రీనివాస్ పాల్గొని పార్టీ నూతన సారధులను పరిచయం చేశారు ఆత్రేయపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కూసంపూడి రామకృష్ణం రాజు,ప్రధాన కార్యదర్శిగా గుడేల నాగేంద్ర, కొత్తపేట మండలం టీడీపీ అధ్యక్షుడు గా గనిశెట్టి వీరేష్, ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వర రావు, ఆలమూరు మండల టిడిపి అధ్యక్షుడు గా ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి గా సలాది నాగేశ్వరరావు రావులపాలెం మండలం టీడీపీ అధ్యక్షుడు గా కొప్పిశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జక్కంపూడి బాలాజీ ఎన్నికను పరిశీలకులు ప్రకటీంచారు. సమావేశంలో క్లస్టర్ ఇంచార్జిలు ముదునూరు వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కరటూరి నరసింహా రావు,కాయల జగన్నాథం,కంఠం శెట్టి శ్రీనివాసరావు,బూసి భాస్కర్ రావు ,కముజు గంగాధర్ రావు, గుత్తుల పట్టాభి రామారావు , జక్కంపూడి వెంకటస్వామి, కాసా సాగర్, మాసాబత్తుల ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

## ముఖ్య అధితిగా రాష్ట్ర కార్మిక మంత్రి సుభాష్

**మండపేట విశ్వం వాయిస్ న్యూస్ :-** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే బీసీలకు పెద్దపీట వేసి,వారికి రాజ్యాధికారం దక్కేలా కృషి చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా చింతపల్లి రామకృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు,ఇరిగేషన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం విజయవంతంగా జరిగింది.అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన పదవులు బీసీలకు కల్పించామన్నారు.గత వైసిపి పాలనలో రిజర్వేషన్ల కోత పెట్టి బీసీలకు రాజ్యాధికారం తగ్గకుండా అడ్డు తగిలారన్నారు. బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో 42,456 కోట్లు కేటాయించి వారి సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. కూటమి ప్రభు త్వంలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఇచ్చి గౌరవించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే మండపేట మార్కెట్ చైర్మన్ గా చింతపల్లి రామకృష్ణకు అవకాశం దక్కిందని అన్నారు. తొలుత ఓపెన్ టాప్ వాహనంలో మంత్రి సుభాష్ తో పాటు నూతనంగా ఎన్నికైన



మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్,ఎమ్మెల్యే వేగుళ్ళ తదితరులు ప్రజలకు అభి వాదం చేస్తూ ఊరేగింపుగా సభా ప్రాంగణానికి చేరుకు న్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుల జోగేశ్వరరావు, జనసేన ఇన్చార్జి,ఇరిగేషన్ బోర్డు కమిటీ చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గూడల జయబాబు,మాజీ ఎమ్మెల్సీ వివివీ చౌదరి, వీర్రెడ్డి,పిల్లి సత్తిబాబు, చంద్రు ప్రకాష్,మట్టా నాగబాబు,కూటమి నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ కు,వైస్ చైర్మన్ బాపిరాజు కు,పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డ్రైనేజీపై అక్రమ కట్టడాలు వెంటనే తొలిగించాలి

**ఆక్రమించిన స్థలాలన్ని సొంత ఆస్తులుగా భావించి వాటిని అద్దెకు ఇస్తున్న వైనం అనేక వ్యర్ధాలతో నిండి నిరు పోలేని పరిస్థితి.**

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** ద్రాక్షారామ గ్రామ అభివృద్ధి కి ఆటంకంగా ఉన్న ఆక్రమణలు ఇతర సమస్యలపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గౌరవ కలెక్టర్ గారిని కలిసి మాట్లాడటం జరిగింది. ముఖ్యంగా ద్రాక్షారామ సరిహద్దు గంటాంబికా దేవి ఆలయం నుండి యానం సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వరకు గల ఇరిగేషన్ పంట కాలువను, మురుగునీరు పోవు డ్రైనేజీ మీద ఆక్రమణదారులు అక్రమ నిర్మాణాలు చేయడం వలన ఆ షాపులకు సంబంధించిన టాయిలెట్స్ ఇతర వ్యర్థాలను వేస్ట్ వాటర్ పంట కాలువలోకి వదిలేయటం మరియు వాటిని ఆక్రమించిన వారు ఆ స్థలాన్ని సొంత ఆస్తులుగా భావించి వాటిని అద్దెకు ఇవ్వటం,షాపులు అమ్ముకోవటం, షాపులకు ముందు తోపుడు బండ్లు వారికి రోజువారి అద్దెకు ఇవ్వటం వంటి చర్యల వలన అనేక విధాలుగా సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వెంకటాయపాలెం ఛానల్-2 ద్వారా పంటలకు సాగునీరు అందక సుమారు రెండు వందల ఎకరాలు పైగా సాగు చేస్తున్న రైతులు సాగునీరు అందక,వచ్చే కొద్దిపాటి నీరు వ్యర్థాలతో నిండి ఉండటం వలన ద్రాక్షారామ మరియు తోటపేట రైతులు కలెక్టర్ వారికి పలుపర్యాయాలు తమ సమస్యలను పరిష్కరించవల సింది గా విజ్ఞప్తులు చేసి ఉన్నారు.అక్రమ నిర్మాణాల వలన ట్రాఫిక్ సమస్య, మురికి నీటిని, పంట కాలువలోని వ్యర్థాలను తొలగించుటకు పంచాయతీ పారిశుద్ధ సిబ్బందికి సమస్యగా ఉంది.పంచాయతీ యొక్క మార్కెట్ స్థలంలో వ్యాపారం చేసుకునేవారికి ఈ అక్రమ నిర్మాణాలు కారణంగా సరుకుల రవాణాకు,వివిధ గ్రామాల నుండి ద్రాక్షారామ వచ్చు కొనుగోలుదారులకు, వినియోగదారులకు అసౌకర్యంగా ఉండి వ్యాపారాలు దెబ్బతింటున్నా యి.ఈ కారణంగా పంచాయతీ ఆదాయనికి నష్టం ఏర్పడుతుంది. వెంకటాయపాలెం ఛానల్-2,ద్వారా ప్రత్యేక పైప్ లైన్ ద్వారా సప్త గోదావరి కి (పుష్కరిణి) అభిషేక జలాలు చేరుతాయి.ఈ నీటిని చూసి భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో శ్రీ మాణిక్యంబా సమేత భీమేశ్వర స్వామి వారి దేవాలయం నుండి మార్కెట్లో యానం సెంటర్ వరకు 25 లక్షల రూపాయల వ్యయంతో రథం వీధిని వెడల్పు చేసి ఇరువైపులా డ్రైనేజీలు ఏర్పాటు చేయటం వలన ఆ ముఖ్యమైన ప్రదేశం సౌకర్యంతంగా ఉండి ప్రజలు, భక్తులు,వ్యాపారులు చాలా



సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా యానం సెంటర్ నుండి బండ్ల గేటు వాటర్ ట్యాంక్ ఉన్న ప్రదేశం వరకు పంచాయతీ రాజ్ మరియు ఆర్అండ్బి స్థలాలలో ఉన్న ఆక్రమణలను తొలగించి గ్రామన్ని అభివృద్ధి చేయవలసిందిగా గ్రామ ప్రజలు,భక్తులు కోరుతున్నారు. ద్రాక్షారామమును కేవలం ఒక గ్రామంగా మాత్రమే కాకుండా,దేశంలోనే ప్రముఖ పురాతన శైవ క్షేత్రంగా పేరొంది,అష్టాదశ శక్తి పీఠాల్లో 12వ శక్తి పీఠంగా,పంచారామాలలో ఒకటిగా,త్రిలింగ క్షేత్రం గాను ప్రసిద్ధి పొందిన ప్రాంతం కాబట్టి ఈ గ్రామాన్ని ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాంతంగా గుర్తించి ప్రజాభీష్టాన్ని గుర్తించి గౌరవించి అభివృద్ధి చేయవలసిందిగా కలెక్టర్ కలిసి సమస్య తెలియజేయడం జరిగిందని ఆమె తెలిపారు.అలానే ఈ సమస్యపై స్పందించి తమ తమ శాఖల పరిధిలో చర్యలు చెప్పట్టాలని కార్మిక శాఖ మంత్రి సుభాష్,రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,లోక్ సభ సభ్యులు గంటి హరీష్ మాధూర్,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుని కోరారు.త్వరలో వచ్చు పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ఈ ఆక్రమణలను తొలగించడంలో సహకరించి ద్రాక్షారామ గ్రామ అభివృద్ధికి,శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవాలయ అభివృద్ధికి మీ సహాయ సహకారాలు అందించాలన్నారు.ద్రాక్షారామ గ్రామపంచాయతీ పరిధిలోని ఇరిగేషన్,ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ శాఖల అధీనంలోని స్థలాలలో ఉన్న ఆక్రమణలు తొలగించిన తరువాత ద్రాక్షారామ పంచాయతీ మార్కెట్ లో గల ఖాళీ స్థలాలలో పేదలకు వ్యాపారాలు చేసుకొనుటకు అణువుగా ఉంటుందని అన్నారు.

## 22మంది విశిష్ట వ్యక్తులకు రోటరీ ఐకాన్స్ అవార్డులతో సత్కారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ఆధ్వర్యంలో వొకేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024%-%25 గాను రోటరీ ఐకాన్స్ అవార్డులు కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం స్థానిక ఐకాన్స్ కన్వెన్షన్ హాల్ లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, హెల్త్, ట్రాన్స్పోర్ట్, ఎక్సైజ్,వెటర్నరీ, రైల్వే, మున్సిపాలిటీ,న్యాయవాద, సామాజిక సేవా రంగాలకు చెందిన22 మంది విశిష్ట వ్యక్తులు వారి సేవలకు గుర్తింపుగా అవార్డులతో సన్మానించబడ్డారు. చార్టర్ ప్రెసిడెంట్ రోటరీన్ తీగెల రాజా మార్గదర్శకత్వం ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఆయనను రోటరీ క్లబ్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. అవార్డుల వెనుక ఉన్న భావన, నిర్మాణం, మరియు విజయవంతంలో ఆయన పాత్ర ఎనలేనిది.ఈ వేడుకకు ప్రధాన అతిథిలుగా పవర్ ప్లాంట్ రిటైర్డ్ జి.ఎం జయరాజ్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కురెల్ల గోపినాథ్ విచ్చేసి సన్మాన గ్రహీతలను అభినందించారు. రోటరీ క్లబ్ ఐకాన్స్ చేసిన ఈ విశిష్ట కార్యక్రమాన్ని ప్రశంసించారు. క్లబ్ ప్రెసిడెంట్ రోటరీయన్ వెంకట్ ఇమ్మణ్ణి, సెక్రటరీ రోటరీన్ సురేష్ ఉదయగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ప్రోగ్రాం లీడర్ రోటరీన్ మద్దూరి శంకర్, డైరెక్టర్లు వంశీ, కార్తీక్, నవీన్, సంతోష్ తదితరులు సమర్థవంతంగా కార్యక్రమాన్ని నడిపారు. ఐకాన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వెంకట్ ఇమ్మణ్ణి మాట్లాడుతూ ఈ అవార్డులు ఇవ్వడం ద్వారా సమాజానికి సేవ చేస్తున్న అసలైన వ్యక్తుల్ని గుర్తించడమే కాదని ఇది రోటరీ క్లబ్ సేవా తత్వానికి అద్దం పడుతోందని అన్నారు.సెక్రటరీ రోటేరియన్ సురేష్ ఉదయగిరి మాట్లాడుతూ “ఇది ఒక స్ఫూర్తిదాయకమైన, గౌరవప్రదమైన కార్యాక్రమం.ఈ విజయానికి కారకులైన మా చార్టర్ ప్రెసిడెంట్ రోటేరియన్ తీగెల రాజా కి, రోటేరియన్లకు,బృంద సభ్యులందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు.



## పాముకాటుకు గురై మరణించిన విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం నాయకులు



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్లరేవు మండలం శాంతి మూల గ్రామంలో ఇటీవల పాము కాటుకు గురై విద్యార్థిని సంజన మరణించింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వర రావు కెవిపిఎస్ మండల నాయకులు పులప కూర గోపాలకృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## భారతీయ సనాతన ధర్మం పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ భగవద్గీత పటించాలి

### జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా గండేపల్లి :భారతీయ సనాతన ధర్మం పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ భగవద్గీత పటించాలని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. జెడ్ రాగంపేట మోహన్ కృష్ణ రెసిడెన్సిలోభారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక, అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతులు మీదుగా భగవద్గీత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా భగవద్గీత పుస్తకం నాగేంద్ర చౌదరి జ్యోతుల నెహ్రూ కి అందజేసి ఘనంగా సత్కరించి జ్ఞాపికా అందించారు. అనంతరం నెహ్రూ చేతుల మీదుగా పలువురు హిందువులకు భగవద్గీత పుస్తకాలు అందజేశారు. నాగేంద్ర చౌదరి చేసే సేవా కార్యక్రమాల చిత్రాలను తిలకించి అభినందించిన ఎమ్మెల్యే నెహ్రు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ నాగేంద్ర చౌదరి చేసే సేవా కార్యక్రమాలు గో సంరక్షణ కార్యక్రమం గురించి తెలుసుకొని అభినందించారు, నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ, సనాతన ధర్మ,పరిరక్షణ కు, ధర్మ రక్షణ కొరకు, హిందువుల్లో చైతన్యం తేవడం కోసం చేసే కార్యక్రమం ,మనకి మతం లేదు, అంతా ఒకటే హిందూ మతం, అంటూ ప్రజలకు తెలియజేస్తూ అందరిని ధర్మ మార్గంలో నడవాలని సూచిస్తూ గోసరక్షణ కార్యక్రమం, ద్వారా గోవులను రక్షిస్తానని ,నాగేంద్ర చౌదరి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భరత్ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, బోధి రెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, ముచ్చుపల్లి వీర్రాజు, కురుమల శ్రీను, రెడ్డి సాయి మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.



**కాకినాడ రూరల్ (22 జూన్): విశ్వం వాయిస్ న్యూస్.** కాకినాడ గుడారి గుంట లో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద రూరల్ నియోజక వర్గం పరిధిలో గల 18 మందికి సుమారు 16 లక్షల రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్ధిదారులు ( దొడ్డ శివ పార్వతి, పబ్బినిడి ఆదిలక్ష్మి, పొన్నాడ శ్రీదేవి, సరిపల్లి జ్యోతి, కురుకూరి సాయిరాం,పెమ్మిరెడ్డి అమ్మాజీ, కొండపల్లి శివ శంకర్, ఆకన ప్రేమవతి, చెల్లె శ్రీనివాస్, పెదపూడి ఫణి, ఎల్లబోయిన భార్గవ్, వాతాడ మహేశ్వర్, వాడ్రెవు సూర్యనారాయణ,అడపా వరలక్ష్మి, కామాడి సత్యవతి, నడిపూడి నారాయణ, కోప్పన తమ్మారావు, లింగం శెట్టి. కుమారి) లకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృధికి పెద్ద పీట వేస్తూ, గత ప్రభుత్వ పనితీరు వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్న కూడా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు.ఇప్పటివరకు 1 కోటి 5 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులు 95 మందికి అందించడం జరిగింది అని తెలిపారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమక్షంలో యోగాంధ్ర కార్యక్రమం.



**కాకినాడ రూరల్: విశ్వంవాయిస్ న్యూస్** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని కాకినాడ బార్ అసోసియేషన్ లో యోగా డేని ఘనంగా నిర్వహించారు. న్యాయవాదులు, జ్యూడిషియల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. న్యాయవాదులు, న్యాయవాద సిబ్బందికి యోగా గురువు కె.వి శెట్టి యోగాసనాలు, ప్రాణాయామం చేయించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు ఈ కార్యక్రమంలో పాల్గొని అందరి చేత ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం,మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా అరగంట నుంచి గంటసేపు వరకు యోగా చేస్తే నిండు నూరేళ్లు జీవిస్తారని, అలాగే వైద్యుల దగ్గరికి వెళ్లకుండా మందులు వాడకుండా ఉండాలంటే యోగా శరణ్యమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రీడలు మరియు సంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శి దంతుమళ్ళ అశోక్ కుమార్,సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తోపాటు బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సేవ, సంక్షేమమే పరమావధిగా ప్రధాని మోడీ సుపరిపాలన

## వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్ర నిర్మాణానికి ప్రధాని వారధి

## ప్రత్తిపాడు నియోజకవర్గంలో యోగాంధ్ర విజయవంతం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత దేశంలోని పేదల సేవ, సంక్షేమమే పరమావధిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలన అందిసైతున్నారని ఐకార్ సభ్యులు, చార్టెడ్ అకౌంటెంట్, వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్, జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ పేర్కొన్నారు. రామ్ కుమార్ నేతృత్వంలో శంఖవరం మండలం అన్నవరంలోని కళాశాలలోనూ, రౌతులపూడి మండలం బలరాంపురం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో లచ్చిరెడ్డిపాలెం పాఠశాల విద్యార్థులు, గ్రామాల ప్రజలతో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహూతులను ఉద్దేశించి చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో వికసిత భారత దేశపు అమృత కాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి కృషి 11 సంవత్సరాలుగా విజయవంతంగా జరుగుతోంది అన్నారు. నేడు విశాఖలో నిర్వహిస్తున్న యోగాంధ్ర 2025 కార్యక్రమానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి మన అందరి తరఫున హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నా మన్నారు. ఈ యోగా దినోత్సవాన్ని ఆరోగ్య భరితమైన జీవితం వైపు ఒక నూతన ఆరంభంగా మార్చుకుందామని చిలుకూరి పిలుపును ఇచ్చారు. ఆయన



స్వగ్రామం బలరామపురం, అన్నవరం యోగాంధ్ర కార్యక్రమాలు విజయ వంతంగా ముగిసిన సంధర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వాలీబాల్ కిట్లను జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ బహుకరించారు. యోగాంధ్రా 2025 పేరిట కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిర్వహించిన అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవ వేడుకలను శనివారం విజయ వంతంగా నిర్వహించారు. నియోజక వర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని ప్రభుత్వ శాఖల అన్ని కార్యాలయాలు, విద్యా సంస్థలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, యోగాలాభిషులు ఉదయం పూట ఈ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొని, యోగాసనాలను ఆచరించారు. శంఖవరం పంచాయతీ ముందున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో శంఖవరం ఔత్సాహిక, యోగవిద్య అభిలాషులు అందరూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ తో కలిసి యోగాసనాలను ఆచరించారు. శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన వైద్యులు ఆర్.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్ పర్యవేక్షణలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్పత్రి కార్యాలయ, క్షేత్ర స్థాయి సిబ్బంది అందరూ సంయుక్తంగా యోగాసనాలను ఆచరించారు. యోగా ప్రమాణాన్ని పాటించారు. అలాగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రి, ల్యాబ్ భవనాల పరిసరాల్లోని చెత్తా చెదారాన్ని ఏరివేసి పరిశుభ్రం చేసారు. సీతయ్యమ్మపేటలోని రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్ మెంట్ ట్రస్ట్ నిర్వహణలోని రిఫరల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రాంగణంలో ట్రస్ట్ ఛైర్మన్ నికోడమస్ స్లెస్సర్ బాబు నేతృత్వంలో డైరెక్టర్ ఆర్.నవీన్ పర్యవేక్షణలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. భారత దేశ యోగా పితామహుడు (ఫాదర్ ఆఫ్ యోగా) పతంజలి మహర్షి తాను స్వయంగా గ్రంథస్థం చేసిన 1,800 రకాల యోగా నియమాలు, 200 యోగసూత్రాల్లో కొన్నింటిని ఆచరించారు.

## రైతులకు మెరుగైన అమ్మకం, కొనుగోలు సేవలు అందించాలి

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు, అమ్మకాల నిర్వహణ, నియంత్రణ వంటి విధి నిర్వహణకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు అయిన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ యార్డు కమిటీ నూతన పాల్కవర్గం బృందం రైతులకు మేలైన, మెరుగైన సేవలను అందించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. రైతులకు నాణ్యమైన సేవలను అందించడమే గాక ఇతర సమస్యలను కూడా పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ సభ్యులు పని చేయాలని ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారాన్ని సత్యప్రభ ఆధ్వర్యంలో శంఖవరం మండలం అన్నవరంలోని హరిహర రిసార్ట్స్ లో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా శంఖవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బద్ది రామారావు సతీమణి బద్ది మణి చైర్మన్, వైస్ చైర్మన్ ప్రత్తిపాడు మండలం వమ్మంగి గ్రామానికి చెందిన సుంకర సోమరాజు తోపాటు నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది పాలకవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ప్రత్తిపాడు మార్కెట్ యార్డుకు ఒక ప్రత్యేకత తీసుకొచ్చే విధంగా పనిచేయాలని పాలకవర్గ సభ్యులకు ఆమె పిలుపు నిచ్చారు. మార్కెట్ యార్డుకు త్వరలో ఒక శాశ్వత భవనమును



నిర్మించాలనే ఆలోచనలో ఉన్నామని ఆమె అన్నారు. మార్కెట్ కమిటీలో మహిళలకు, బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు పెద్ద పీట వేసామన్నారు, జనసేన, భారతీయ జనతా పార్టీలకు తగిన ప్రాతినిధ్యం ఇచ్చి గౌరవం ఇచ్చాము అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతుల కోసం వ్యవసాయ రంగంలో సాంకేతికతను తీసుకొచ్చిన ఘనత మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు. వ్యవసాయరంగంలో డ్రోన్లు, పవర్ టిల్లర్స్, రోటో వేటర్స్, స్ప్రేయర్ల తోపాటు రాతీపై విత్తనాలను సైతం చంద్రబాబు ప్రభుత్వం అందజేస్తోంది అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ. 20,000 చొప్పున రైతుల బ్యాంకు ఖాతాల్లో త్వరలోనే జమచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు.

## మాలలపై కుట్ర పన్నుతున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు.

**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ పేరుతో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి మాల సామాజిక వర్గంపై కుట్ర చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ మొదలు పెట్టిన పంజాబ్ హర్యానా రాష్ట్రాల్లోనే లేని కంగారు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎందుకు వచ్చింది ప్రజాస్వామ్యంలో ఒక కులాన్ని ఒక వర్గాన్ని టార్గెట్ చేయడం సమాజ శ్రేయస్సుకు మంచిది కాదు, తెలుగుదేశం పార్టీలో మాల సామాజిక వర్గానికి చెందినటువంటి ఏ ఒక్కరికి కూడా పదవులు ఇవ్వకుండా, కేవలం 10,000 మంది మాత్రమే ఉన్న మాల ఉపకులానికి మంత్రి పదవి ఇచ్చారు, ఒరిజినల్ మాల ఉన్న ఏ ఒక్క వ్యక్తికి ఏ విధమైనటువంటి పదవి ఇవ్వకపోవడం దారుణం, చంద్రబాబు లెక్క ప్రకారమే విడిపోయిన ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి మెజారిటీ మాలవర్గమైన 40 లక్షల మందికి తన పార్టీలో స్థానం ఎక్కడ అని ప్రశ్నిస్తా ఉన్నాను? అలాగే ఎస్సీ కమిషన్ పదవి మాదిగ సోదరులకు ఇచ్చారు సంతోషమే,, మాల ఉపాకులాలకు మాదిగ సోదరులకు ఇవ్వండి తప్పులేదు, కానీ మెజార్టీ వర్గ మైనటువంటి మాలలకు మీ పార్టీలో ప్రాతినిధ్యం అవసరం లేదా అని చెప్పేసి చంద్రబాబునాయుడు నేను అడుగుతా ఉన్నానుతెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు జరిగిన ఎస్సీ వర్గీకరణ టెంపరరీ మాత్రమే, దీన్ని వెనక్కు తీసుకునే అంతవరకు నిరంతర పోరాటం ఎన్ని సంవత్సరాలు అయినా కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను రాజ్యాధికారం వైపు దళితులు కన్నెత్తి చూడకుండా ఉండే కుట్రలో



భాగంగా ఎస్సీ వర్గీకరణ ముసుగులో దళితుల ఐక్యతపై అన్ని రాజకీయ పార్టీలు దెబ్బతీస్తా ఉన్నాయి ప్రతి ఒక్కరు గమనించాలని విజ్ఞప్తి, అలాగే ప్రతి సంవత్సరం జూలై 22వ తారీఖున ప్రపంచ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక దినోత్సవం జరుపుతాం జరుపుకుందాం , డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్

నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నం వెంకటేశ్వరరావు, నెల్లి సూరిబాబు, కనికేళ్ళ నాని బాబు, కొప్పుల ప్రేమ్ బాబు, బల్ల సత్యనారాయణ, గంట మోహన్ రావు, మారే సత్యనారాయణ, బొల్లం ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం కాకినాడలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) వేదిక కార్యక్రమం

**కాకినాడ, సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా కలెక్టర్ షణ్మోహన్. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో జూన్ 23 వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి రాలే నప్పుడు, వారి యొక్క అర్జీలను Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.అర్జీ దార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా జర్నలిస్టు జీవన్ సంస్మరణ సభ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** సీనియర్ జర్నలిస్టు జేబీజే జీవన్ మృతికి సంతాపంగా నిర్వహించిన సభను ఘనంగా నిర్వహించారు...ఆదివారం కాకినాడలోని రెవెన్యూ అసోసియేషన్ భవన్లో జీవన్ సంస్మరణ సభను వారి కుటుంబీకులు నిర్వహించి అతనితో ఉన్న జ్ఞాపకాలను వివరించారు...జీవన్ కాకినాడ నగరంలో పలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేసుకున్నారు...జీవన్ భార్య జ్యోతి,కుమారుడు సూర్య అతని మిత్రులు చేసిన ప్రసంగం పలువురుని కంటతడి పెట్టించింది...జీవన్ భార్య జ్యోతికి తొలినుంచి సిపిఎం,ఐద్వా మహిళా సంఘం పూర్తి సహకారం అందించి అండగా నిలిచింది. ఈ సందర్భంగా అక్కడికి హాజరైన జర్నలిస్టు మిత్రులు, సహచరులు జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు...ఈ సందర్భంగా పలువురు అతనితో ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
సోమవారం 23 జూన్ 2025
www.viswamvoice.com





# అదృష్టాన్ని తెలియజేసే పుట్టుమచ్చలు



పురాతన కాలం నుంచి శరీరంపై ఉన్న పుట్టుమచ్చలు ఒక వ్యక్తి అదృష్టం, భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయి. సాముద్రిక శాస్త్రం ప్రకారం మానవుడి జాతకాన్ని నిర్ధేశించడంలో పుట్టుమచ్చలదీ ఓ పాత్ర అని చెప్పవచ్చు. శరీరంలోని వివిధ భాగాలపై ఉన్న పుట్టుమచ్చలు వ్యక్తుల స్వరూప స్వభావాలను తెలుపడంతో పాటు కొన్ని ప్రత్యేక సూచనలను ఇస్తాయి. ఇవి ఒక వ్యక్తి వ్యక్తిత్వం, సంపద, ఆనందాన్ని ప్రతిబింబిస్తాయి. శరీరంపై పుట్టుమచ్చలు కేవలం అందానికి గుర్తు మాత్రమే కాదు. అవి అదృష్ట.. దురదృష్టాలకు కూడా సంకేతం. సాముద్రిక శాస్త్రం, జ్యోతిష్యం ప్రకారం శరీరంలోని కొన్ని భాగాలపై పుట్టుమచ్చలు ఉండటం శుభ సంకేతంగా పరిగణించబడుతుంది. ఇవి మానుషి ఉజ్వల భవిష్యత్తు, సంపద, కీర్తి , ఆనందాన్ని సూచిస్తాయి. నుదిటిపై ఉన్న పుట్టుమచ్చ ఎవరికైనా నుదిటి కుడి వైపున పుట్టుమచ్చ ఉంటే..అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. అలాంటి వ్యక్తులు ధనవంతులు, విజయవంతమైనవారు, సామాజికంగా గౌరవించబడతారు. వీరు తమ కృషి, అంకితభావంతో ప్రతి రంగంలోనూ విజయం సాధిస్తారు. మరోవైపు నుదిటి ఎడమ వైపున ఉన్న పుట్టుమచ్చ కొంతవరకు దుబారా చేసే స్వభావాన్ని సూచిస్తుంది. కనుబొమ్మల మధ్య పుట్టుమచ్చ రెండు కనుబొమ్మల మధ్యలో పుట్టుమచ్చ ఉండటం కూడా చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. అలాంటి వ్యక్తులు పదునైన తెలివితేటలు కలిగి ఉంటారు. దూరదృష్టితో పని చేస్తారు. వీరు ప్రశాంత స్వభావం కలిగి ఉంటారు. ఆధ్యాత్మిక ధోరణి కలిగి ఉంటారు. వీరి జీవితంలో ఎప్పుడూ డబ్బు కొరతను ఎదుర్కోవాల్సిన అవసరం కలుగదు. ముక్కు మీద పుట్టుమచ్చ ముక్కు మీద పుట్టుమచ్చ ఉండటం కూడా అదృష్టానికి సంకేతం. ముక్కు చివర పుట్టుమచ్చ ఉన్న వ్యక్తులు తరచుగా ప్రయాణించడానికి ఇష్టపడతారు. వీరు తమ జీవితంలో చాలా ప్రయాణాలు చేస్తారు. అలాంటి వ్యక్తులు ఉల్లాసంగా , శక్తివంతంగా ఉంటారు. వీరు తాము చేసే వ్యాపారంలో మంచి విజయాన్ని పొందుతారు. పెదవి పైన పుట్టుమచ్చ పై పెదవి కుడి వైపున ఉన్న పుట్టుమచ్చ ఆ వ్యక్తి స్వభావరీత్యా చాలా ఆప్యాయంగా, ఉదారంగా ఉంటాడని సూచిస్తుంది. ఇలాంటి వ్యక్తులు ఇతరులకు సహాయం చేస్తారు. దయతో ఉంటారు. వీరికి జీవితంలో చాలా ప్రేమ, గౌరవం లభిస్తుంది. అరచేతిలో పుట్టుమచ్చ వ్యక్తి కుడి అరచేతిలో ముఖ్యంగా ఉంగరపు వేలు లేదా చిటికెన వేలు కింద పుట్టుమచ్చ ఉంటే.. అది సంపద , అదృష్టానికి సూచిక. అలాంటి వ్యక్తులు ఆర్థికంగా బలంగా ఉంటారు . జీవితంలో అన్ని సౌకర్యాలను పొందుతారు. మరోవైపు ఎడమ అరచేతిలో ఉన్న పుట్టుమచ్చ ఉన్న వ్యక్తులు కొంచెం కష్టపడవచ్చు. అయితే వీరు చివరికి విజయం సాధిస్తారు. అరికాళ్ళపై పుట్టుమచ్చ అరికాళ్ళపై పుట్టుమచ్చ ఉండటం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఇలాంటి ప్లేస్ లో పుట్టుమచ్చ ఉన్నవారు ఎక్కువగా ప్రయాణాలు చేస్తారు. విదేశాలకు వెళ్ళే అవకాశం కూడా ఉంది. వీరు ధైర్యంగా ఉంటారు. సవాళ్లను ఎదుర్కోవడానికి భయపడరు. వీరు సమాజంలో గౌరవం పొందుతారు. కడుపు మీద పుట్టుమచ్చ కడుపుపై ఉన్న పుట్టుమచ్చలు సంపద , మంచి ఆహారం పట్ల మక్కువను సూచిస్తాయి. పుట్టుమచ్చ నాభి దగ్గర ఉంటే.. ఆ వ్యక్తి సంపదను పొందుతాడు . సౌకర్యవంతమైన జీవితాన్ని గడుపుతాడు. అయితే కొన్ని సందర్భాల్లో కడుపు మీద పుట్టుమచ్చ అతిగా తినే అలవాటును కూడా సూచిస్తుంది.

# యోగాని కెరీర్‌గా



# ఎలా ఎంచుకోవాలి?

యోగా ధ్యానం, ఆసనాలు ఆరోగ్యాన్ని ఇస్తాయి. యోగా ఇందుకే ఉపయోగపడుతుందని మీరు అనుకుంటే పొరపాటు. ఎందుకంటే ఇప్పుడు యోగాకి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉంది. దీంతో యోగా ఒక వృత్తిగా ప్రపంచ ట్రెండ్‌గా మారింది. మన దేశంలో యోగాని అభ్యసించడానికి మాత్రమే కాదు యోగా టీచర్ గా చేసేందుకు కూడా అనేక యోగా కోర్సులు ఉన్నాయి. వీటిని చేయడం ద్వారా యువత మెరుగైన కెరీర్‌ను ఎంచుకుని సంపాదించుకోవచ్చు.ఎవరైనా యోగాని తమ కెరీర్ ఎంచుకోవాలనుకుంటే లేదా యోగా టీచర్‌గా ఉద్యోగం కోసం చూస్తున్నట్లయితే.. ఇప్పుడు మేము ఇస్తున్న సమాచారం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. యోగా కేవలం సాధన లేదా ఆసనాలకే పరిమితం కాదు.. నేడు ఇది భారతదేశంలోనే కాదు విదేశాలలో కూడా ప్రజలను ఆకర్షించే వృత్తిగా మారింది. ఆరోగ్యం, ఫిట్‌నెస్ పై శ్రద్ధ పెడుతున్న నేటి సమయంలో యోగాను మెరుగైన కెరీర్ ఎంపికగా చూస్తున్నారు. యోగా అనేది ఆధ్యాత్మిక శాంతిని, వృత్తిపరమైన వృద్ధిని అందించే రంగం. ఎవరైనా యోగా శిక్షకుడు, పరిశోధకుడు, చికిత్సకుడు లేదా కార్పొరేట్ యోగా బోధకుడు కూడా కావచ్చు. ప్రస్తుతం రిసార్ట్‌లు, జిమ్‌లు, పాఠశాలలు, ఆసుపత్రులు, కార్పొరేట్ ఆఫీసులు, టీవీ ఛానెల్‌లలో కూడా యోగా నిపుణులకు డిమాండ్ ఉంది. కోవిడ్ తర్వాత ఆన్‌లైన్

# భద్రకాళి అమ్మవారి బోనాలు తాత్కాలిక వాయిదా..

వరంగల్ భద్రకాళి అమ్మవారికి బోనాల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమ్మవారికి బోనాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం గతంలో తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. అయితే, ఇటీవల భద్రకాళి బోనాలకి సంబంధించి కొంత మంది నుంచి అభ్యంతరాలు రావడంతో పాటు సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచురితమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి పేర్కొన్నారు. వరంగల్ భద్రకాళి అమ్మవారికి బోనాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం గతంలో తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. అయితే ఇటీవల భద్రకాళి అమ్మవారి బోనాలకి సంబంధించి కొంత మంది నుంచి అభ్యంతరాలు రావడంతో పాటు.. పలు సోషల్ మీడియా మాధ్యమాల్లో ఈ విషయంపై తప్పుడు వార్తలు ప్రచురితమైన దృష్ట్యా, ఈ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం స్థానికంగా నెలకొన్న రాజకీయ విభేదాలను.. పవిత్రమైన అమ్మవారికి ముడి పెట్టి కొందరు ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులు సృష్టిస్తారమోనని భావించి.. ఈ కార్యక్రమంలోకి అసాంఘిక శక్తులను ప్రేరేపించి గొడవలు సృష్టిస్తారనే అనుమానంతో బోనాల నిర్వహణ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉండగా భద్రకాళి అమ్మవారి ఆలయ పరిధిలో శాఖాహార బోనాలే ఉంటాయని ప్రభుత్వం గతంలోనే పలుమార్లు తెలియజేసిందని మంత్రి కొండా సురేఖ గుర్తుచేశారు. కానీ ప్రభుత్వం ఆలయంలో



మాంసాహారంతో బోనాలు నిర్వహించేందుకు చూస్తోందని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు. ఇలాంట ప్రచారాలు ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్ళాయని.. రాజకీయాల కోసం భక్తుల మనస్సుల్లో దుష్ప్రచారం నింపడం మంచిది ఆమె మంత్రి సురేఖ అన్నారు. ఈ కారణంతోనే ఈ నెల 22న భద్రకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహించాల్సిన బోనాలు రద్దు చేయడం జరిగిందని మంత్రి సురేఖ ప్రకటన విడుదల చేశారు.

# ఈ 3 తేదీల్లో జన్మించిన వారు ఎప్పుడూ కోపంతో ఉంటారు



కొంత మంది జ్యోతిష్యం ద్వారా భవిష్యత్ ని, వ్యక్తిత్వాన్ని తెలుసుకుంటే.. మరికొందరు సంఖ్యాశాస్త్రం ద్వారా తెలుసుకుంటారు. సంఖ్యాశాస్త్రం అంటే మనిషి జీవితాన్ని ప్రభావాలను అధ్యయనం చేసే ఒక పద్ధతి. ఇది సంఖ్యలు, వ్యక్తిత్వం, సంఘటనలు, ఇతర విషయాల మధ్య సంబంధాలను పరిశీలిస్తుంది. ఈ రోజు ఈ రోజు కొన్ని తేదీల్లో జన్మించిన వ్యక్తుల వ్యక్తిత్వాన్ని గురించి తెలుసుకుందాం. వీరు చాలా సహాయకారిగా ఉంటారు. ప్రతి వ్యక్తి పుట్టిన తేదీలో రోజు, నెల, సంవత్సరం మాత్రమే కాదు అతని స్వభావం, ఆలోచనా విధానం, ప్రత్యేక జీవన విధానం కూడా దాగి ఉన్నాయి. సంఖ్యాశాస్త్రం ఈ రహస్యాన్ని వెల్లడించే ఒక పురాతన శాస్త్రం. సంఖ్యాశాస్త్రం ప్రకారం మనం పుట్టిన తేదీ అంకెలను జోడించినప్పుడు.. మన జీవిత ముగింపు అయిన రాడిక్స్ అని పిలువబడే ఒక మూల సంఖ్య మనకు లభిస్తుంది. ఈ రాడిక్స్ 1 నుంచి 9 వరకు ఏదైనా కావచ్చు. అలాగే ప్రతి సంఖ్య ఒక నిర్దిష్ట గ్రహంతో ముడిపడి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో ఈ రోజు నెలలో ఈ 3 తేదీలలో జన్మించిన వ్యక్తుల గురించి తెలుసుకుందాం.. వీరి స్వభావం అత్యంత కోపం. కనుక ఈ మూడు తేదీలలో జన్మించిన వ్యక్తుల జీవితం గురించి వివరంగా తెలుసుకుందాం. ఇవి మూలాలు , పుట్టిన తేదీ సంఖ్యాశాస్త్రం ప్రకారం ఏ నెలలోనైనా 9, 18 , 27 తేదీలలో జన్మించిన వ్యక్తుల రాడిక్స్ సంఖ్య అంటే మూల సంఖ్య 9 గా ఉంటుంది. ఈ రాడిక్స్ సంఖ్య ఉన్న వ్యక్తుల పాలక గ్రహం కుజుడు. 9వ సంఖ్య ఉన్న వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుందంటే 9వ రాడిక్స్ సంఖ్య గల వ్యక్తుల స్వభావం అత్యంత కోపం. వీరికి చాలా త్వరగా కోపం వచ్చేస్తుంది. చిన్న చిన్న విషయాలకే కోపాన్ని వ్యక్తం చేస్తారు. కోపంగా ఎల్లప్పుడూ కనిపిస్తారు. అదే విధంగా వీరి కోపం క్షణంలోనే తగ్గిపోతుంది. తర్వాత తమ కోపానికి మనస్తాపం చెందుతారు. అయితే.. వీరు ఎప్పుడూ కోపంతో ఎటువంటి నిర్ణయాలు తీసుకోరు. అందరికీ సహాయం చేసే గుణం 9 మూల సంఖ్య ఉన్న వ్యక్తులు చాలా సహాయకారిగా ఉంటారు. ఎవరైనా అవసరంలో ఉంటే..నేను ఉన్నా అంటూ ఆదుకుంటారు. ప్రతి ఒక్కరికీ సహాయం చేయడానికి ఇష్టపడతారు. వీరు తమ కుటుంబ సభ్యులను అమితంగా ప్రేమిస్తారు. వారికీ సేవ చేయడానికి ఇష్టపడతారు. అంతే కాదు ఈ వ్యక్తులు మంచి మాటకారి. తమ మాటలతో అందరినీ సంతోషపరుస్తారు. నిజం మాట్లాడడానికి ఇష్టపడతారు 9 మూల సంఖ్య ఉన్న వ్యక్తులు ఎల్లప్పుడూ నిజం మాట్లాడటానికి ఇష్టపడతారు. ఈ ప్రవర్తన కారణంగా వీరికి చాలా మంది దూరంగా ఉంటారు. అయినప్పటికీ వీరు ఎల్లప్పుడూ సత్యాన్నే సమర్థిస్తారు. నిజం మాట్లాడే గుణం, ముక్కు సూటి తనం వీరి సొంతం. అంతే కాదు వీరు తమ భాగస్వామితో చాలా సన్నిహిత సంబంధాన్ని కొనసాగిస్తారు. ప్రేమిస్తారు.


# డీప్ ఫ్రైలు చేసుకునే వారికోసం నిపుణుల సలహా..



వానాకాలం ప్రారంభమైతే చాలు, వేడివేడి పకోడీలు, కప్పు టీ రుచి చూడాలని చాలా మంది కోరుకుంటారు. అయితే, ఈ రుచులను ఆరోగ్యానికి హానికరం కాకుండా ఎలా ఆస్వాదించాలో అనే సందేహం కలుగుతుంది. డీప్-ఫ్రై చేయడం ఆరోగ్యకరమైన వంట పద్ధతి కాకపోయినా, సరైన నూనెలను ఎంచుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యల రిస్క్ తగ్గించవచ్చు అని వైద్య నిపుణులు అంటున్నారు.డీప్ ఫ్రైయింగ్ చేయడానికి అధిక స్మోక్ పాయింట్ ఉన్న నూనెలను ఎంచుకోవాలని నిపుణులు సూచించారు. అధిక వేడికి ఆక్సిడైజ్ అయ్యే సీడ్ ఆయిల్స్‌ను నివారించాలని చెప్తున్నారు. నూనె స్మోక్ పాయింట్ అంటే, ఆ నూనె విచ్ఛిన్నం కావడం, దాని ద్వారా వచ్చే పొగవల్ల విడుదలయ్యే ఉష్ణోగ్రత. నూనె స్మోక్ పాయింట్ వద్దకు చేరినప్పుడు, అది ఆక్సిడైజ్ అవ్వడం ప్రారంభించి అనారోగ్యకరమైన సమ్మేళనాలను ఉత్పత్తి చేస్తుంది. డీప్ ఫ్రైయింగ్ కోసం అధిక స్మోక్ పాయింట్ (సాధారణంగా 400 డిగ్రీల ఫారెన్‌హీట్ లేదా అంతకంటే ఎక్కువ) అవసరం, నూనె విచ్ఛిన్నం కాకుండా, అనారోగ్యకరమైన సమ్మేళనాలుగా మారకుండా ఇది తోడ్పడుతుంది. రిఫైన్డ్ కొబ్బరి నూనె: ఇది సంతృప్త కొవ్వులను కలిగి ఉంటుంది. దీని స్మోక్ పాయింట్ సుమారు 400 డిగ్రీల ఫారెన్‌హీట్. డీప్ ఫ్రైయింగ్‌కు ఇది స్థిరమైన ఎంపిక. రిఫైన్డ్ ఆలివ్ ఆయిల్: మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. దీని స్మోక్ పాయింట్ 465 డిగ్రీల ఫారెన్‌హీట్. అయితే, ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ డీప్ ఫ్రైయింగ్‌కు పనికిరాదు. దానికి తక్కువ స్మోక్ పాయింట్ ఉంది. నెయ్యి: చిన్నపాటి వంటగదులలో విస్తృతంగా లభించే నెయ్యి స్మోక్ పాయింట్ 450 డిగ్రీల ఫారెన్‌హీట్. అధిక వేడితో వండే వంటకాలకు ఇది గొప్ప ఎంపిక. అవకాడో నూనె: అన్నింటిలోనూ అత్యధిక స్మోక్ పాయింట్, అంటే 520 డిగ్రీల ఫారెన్‌హీట్, అవకాడో నూనెకు ఉంది. ఇది ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంది. ఈ నూనెల జోలికి పోవద్దు.. సన్‌ఫ్లవర్, సోయాబీన్, కెనోలా వంటి సీడ్ ఆయిల్స్‌ను నివారించాలని వైద్యులు సూచించారు. వీటిలో పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. అధిక ఉష్ణోగ్రత వద్ద వేడిచేసినప్పుడు అవి ఆక్సిడైజ్ అవుతాయి.


తీవ్రమైన వ్యాధులకు ఇవే కారణం.. కార్డియాలజిస్ట్ డా. అలోక్ చోప్రా ఆక్సిడైజ్ అయిన సీడ్ ఆయిల్స్ వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. ఈ ఆక్సిడైజ్ అయిన నూనెలను ఆహారంగా తీసుకున్నప్పుడు, అవి శరీరంలో ఫ్రీ రాడికల్స్‌ను అందిస్తాయి. ఇది మంట, కణాలకు నష్టం కలిగిస్తుంది. దీనికి గుండె జబ్బులు, ఊబకాయం, క్యాన్సర్ వంటి వివిధ రకాల వ్యాధులతో సంబంధం ఉంది. వీటిలో అధిక మొత్తంలో ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు (ప్రధానంగా లినోలెయిక్ ఆమ్లం) ఉండటం వల్ల శరీర సమతుల్యత దెబ్బతింటుంది. ఇది మంటను ప్రోత్సహిస్తుంది. కొలెస్ట్రాల్‌ను కూడా దెబ్బతీస్తుంది. వీటిలో ట్రాన్స్ ఫ్యాట్స్ కూడా ఉంటాయి. అవి పైన పేర్కొన్న తీవ్రమైన వ్యాధులతో సంబంధం కలిగి ఉంటాయి.

# టీవీలో తండేల్ మూవీ ప్రీమియర్ షో.. రాజు ఎప్పుడొస్తున్నాడంటే..!



నాగ్ చైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రం తండేల్. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి కలయి కలో వచ్చిన 'తండేల్'చిత్రాన్ని చందూ మొండేటి తెరకెక్కిం చగా, ఈ మూవీకి వచ్చిన ఆదరణ అంతా ఇంతా కాదు. ఈ చిత్రం రూ.106 కోట్లకు పైగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాస్ వసూల్ చేసిందని తండేల్ నిర్మాతలు ప్రకటించారు. రూ.70 కోట్లతో ఈ చిత్రాన్ని బన్నీ వాసు నిర్మించారు. గీతా ఆర్ట్స్ అధినేత, టాలీవుడ్ అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సమర్పించిన సంగతి తెలిసిందే. లవ్, యాక్షన్, దేశభక్తి మిళితమైన ఈ చిత్రం ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ ను సొంతం చేసుకుంది. థియేటర్ల వద్ద 'తండేల్' మూవీ కలెక్షన్ల ప్రభంజనం సృష్టించగా, అటు ఓటీటీలోనూ మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఈ చిత్రం ఇప్పుడు బుల్లితెర ప్రేక్షకులను కూడా అలరించడానికి సిద్ధంగా ఉంది. జూన్ 29న, 2025న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో టెలివిజన్ ప్రీమియర్ కి రెడీ అయింది. ఈ మేరకు సదరు సంస్థ అధికారికంగా ప్రకటిస్తూ తమ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.ఈ క్రమంలో చైతన్య, సాయి పల్లవి జంట రెండు తెలుగు రాష్ట్రాల టీవీ ఛానళ్లలో సందడి చేయనున్నారు. ఆదివారం రోజు ఈ జంట ప్రేక్షకులకి మంచి వినోదం పంచనున్నారు. తండేల్ సినిమాలో మ్యూజిక్‌తో పాటు చైతన్య, సాయి పల్లవి నటనకు కూడా విమర్శకుల నుంచి ప్రశంసలు లభించాయి. మొత్తమ్మీద ఈ డీసెంట్ ఎమోషనల్ లవ్ డ్రామా, బలమైన ఎమోషన్స్ అండ్ ఫీల్ గుడ్ సీన్స్ తో సాగుతూ బాగా ఆకట్టుకుంది. డీసెంట్ టేకింగ్ సినిమా స్థాయిని పెంచాయి. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి స్వరాలు అందించారు. సంగీతం కూడా ఎంతగానో ఆకట్టుకుంది. తండేల్ సక్సెస్ తో ఫుల్ జోష్ లో ఉన్న చైతన్య తన తర్వాతి సినిమాను కార్తీక్ దండు దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. చైతూ కెరీర్లో 24(%చీజ%24)వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ మూవీ థ్రిల్లర్ గా తెరకెక్కుతోంది. మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు వృష కర్మ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు.





# ప్రేమలు బ్యూటీకి బర్త్‌డే విషెస్ తెలిపిన 'డ్యూడ్' టీమ్

ప్రేమలు సినిమాతో స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది మల్లు బ్యూటీ మమితా బైజు. ఈ భామ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఆమె ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం డ్యూడ్ ఈ సినిమాకు కీర్తిశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. 'లవ్ టుడే' 'డ్రాగన్' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నాడు. నేడు మమితా బైజు బర్త్‌డే కావడంతో ఆమెకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. కొత్త పోస్టర్‌ని పంచుకుంది. ఈ సినిమాలో మమితా కురల్ అనే పాత్రలో నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# తెలుగమ్మాయిలకు 20 శాతమే.. ఇంత కష్టం ఎక్కడా లేదు



టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలకు అవకాశాలు చాలా తక్కువ అనే కంప్లైంట్ ఎప్పటి నుంచో ఉంది. ఇది ఇప్పటికీ కొనసాగుతుందని చెబుతోంది యంగ్ హీరోయిన్ అనన్య నాగళ్ల టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలకు 20 శాతం మాత్రమే అవకాశాలు వస్తాయని..దాని కోసమే పదేళ్లు కొట్టుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తోంది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిల పరిస్థితి ఎలా ఉంటుందో వివరించింది. 'తెలుగు అమ్మాయిలను చూస్తే గర్వంగా అనిపిస్తుంది. ఇండియాలో ఏ లాంగ్వేజ్ అమ్మాయికి అయినా ఇంత కష్టం ఉండదేమో. తెలుగులో మన వాళ్లకు 20 శాతం మాత్రమే అవకాశం ఉంటుంది. వందలో 80 సినిమాలకు పరభాష హీరోయిన్లనే తీసుకుంటారు. అదే మలయాళం, తమిళ్ తో పాటు ఇతర భాషల్లో చూస్తే..అక్కడ లోకల్ అమ్మాయిలకే 80 శాతం అవకాశం ఇస్తారు. ఇలా ఎక్కడ చూసిన తెలుగు అమ్మాయిలకు 20 శాతం మాత్రమే చాన్స్ ఉంటుంది. ఇందులోనే తమ టాలెంట్‌ని నిరూపించుకోవాలి. చిన్నప్పటి నంచి సినిమాలు చూసి ఇష్టం పెంచుకొని, పెరెంట్స్ ఒప్పించి ఇండస్ట్రీలోకి వస్తే.. ఈ 20 శాతం కోసమే పదేళ్లు కొట్టుకోవాలి. మిగతావాళ్లకి లోకల్‌తో పాటు మన దగ్గర కూడా 80 శాతం అవకాశాలు ఉంటాయి. అందుకే నాకు తెలుగు అమ్మాయిలను చూస్తే గర్వంగా ఉంటుంది. వాళ్లు మానసికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉంటారు' అని అనన్య చెప్పుకొచ్చింది. ఇక ఇదే ఇంటర్వ్యూలో పొట్టేల్ సినిమాకు గాను తనకు వచ్చిన స్పెషల్ జ్యూరీ గద్దర్ అవార్డు గురించి మాట్లాడుతూ.. ఇలాంటి అవార్డు తనకు వస్తుందని అసలు ఊహించలేదని చెప్పింది. 'అవార్డులు ప్రకటించిన రోజు నా మూడ్ బాగోలేదు. ఇంట్లో పడుకొని ఉన్నాను. లేవగానే.. పాజిటివ్ విషయం గురించి థింక్ చేస్తూ.. ఏదైనా అవార్డు వస్తే బాగుండు అనుకున్నాను. అయితే ఆ రోజు గద్దర్ అవార్డులు ప్రకటిస్తారనే విషయం కూడా నాకు తెలియదు. బెడ్ రూం నుంచి హాల్‌లోకి రాగానే.. టీవీలో గద్దర్ అవార్డుల ప్రకటన న్యూస్ చూస్తూ.. 'ఇంత మంచి సినిమాలు చేస్తున్నా..నాక్కూడా వస్తే బాగుండు' కదా అని అన్నయ్యతో చెబుతున్నా..అంతలోనే నాకు పొట్టేల్ మూవీ నిర్మాత ఫోన్ చేసి'మన సినిమాకు అవార్డు వచ్చింది' అని చెప్పగానే షాక్ అయ్యాను. ఆరేళ్ల కెరీర్‌లో మీడియాతో పాటు ఇండస్ట్రీలో చాలా మంది సపోర్ట్ చేశారు. అందుకే నేను ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాను' అని అనన్య చెప్పుకొచ్చింది



# విజయ్ దేవరకొండపై అట్రాసిటీ కేసు!

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండపై కేసు నమోదు అయింది. ఏప్రిల్ 26న జరిగిన రెట్రో సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో గిరిజనులను అవమానించలేలా మాట్లాడారంటూ విజయ్‌పై గిరిజన సంఘం నాయకుడు అశోఖ్ కుమార్ రాథోడ్ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద విజయ్ దేవరకొండపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. హీరో వ్యాఖ్యలపై విచారణ జరిపుతున్నట్లు వారు వివరించారు. ఈ ఏడాది ఏప్రిల్ 26న హైదరాబాద్‌లో తమిళ హీరో సూర్య హీరోగా నటించిన రెట్రో సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ ఈవెంట్‌కి విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా వెళ్లాడు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి గురించి మాట్లాడుతూ.. ఇండియా పాకిస్తాన్‌పై దాడి చేయాల్సిన అవసరం లేదు.. అక్కడి ప్రజలకే విరక్తి వచ్చి పాక్ ప్రభుత్వంపై తిరగబడతారు. 500 ఏళ్ల క్రితం ట్రైబల్స్ కొట్టుకున్నట్లు.. బుద్ధి లేకుండా, కనీస కామన్ సెన్స్ లేకుండా ఇలాంటి పనులు చేస్తున్నారు. మనమంతా ఐకమత్యంగా ఉండాలి' అని విజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలు గిరిజనులను ఉగ్రవాదులతో పోల్చాయని, వారిని అవమానించాయని గిరిజన సంఘం నాయకుడు అశోక్‌కుమార్ రాథోడ్ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేడయంతో విజయ్‌పై కేసు నమోదు చేశారు. ఈ వివాదంపై విజయ్ అప్పుడే స్పందించాడు. తాను ట్రైబ్స్ అనే పదం వాడిన మాట నిజమే కానీ.. దాని అర్థం గిరిజనులు కాదని చెప్పారు. 'వందల ఏళ్ల కిందట సమాజం, ప్రజలు గుంపులుగా వ్యవస్థీకృతమై ఉండేవాళ్లని నా ఉద్దేశం. అలాంటి సమయంలో రెండు వర్గాల మధ్య తరచూ ఘర్షణలు చోటు చేసుకునేవి. ఆ సెన్స్‌లోనే ట్రైబ్స్ అనే పదం వాడాను. అంతేకానీ, ఇప్పుడున్న షెడ్యూల్ ట్రైబ్‌ని ఉద్దేశించి నేను వ్యాఖ్యలు చేయలేదు. అయినా కూడా నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకొని హర్ట్ అయితే విచారం వ్యక్తం చేస్తున్నాను' అని విజయ్ అప్పుడే సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com